బలిజ మేడాలమ్మ, గొల్ల కేతమ్మ, మల్లికార్జున స్వామి కళ్యాణం



2 లో


సూర్య దినపత్రిక

# సూర్య

www.suryaa.com




## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు


సోమవారం | 24 | మార్చి | 2025 | పేజీలు : 17


## రాజీవ్ యువ వికాసానికి


# ఆన్‌లైన్‌లో అడ్డంకులు











- రేషన్ కార్డు ఉంటేనే రాజీవ్ యువ వికాసం స్కీం వర్తింపు
- కొత్త రేషన్ కార్డుల కోసం పాత కార్డులు డిలీట్ చేసుకున్న లబ్ధిదారులు
- ఎలక్షన్ కోడ్ తరువాత వారంలో కొత్త రేషన్ కార్డులు ఇస్తామనడంతో పాతవి డిలీట్
- ఉపాధి స్కీంకు అనర్హులుగా రేషన్ కార్డులు లేని వారు
- ఆందోళనలో దరఖాస్తుదారులు

ములుగు, సూర్య ప్రతినిధి మార్చ్ 23 (మేజర్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన రాజీవ్ యువ వికాసం స్కీంకు రేషన్ కార్డు జారీ తలనొప్పిగా మారింది. ఉపాధి అవకాశాలను కల్పించేందుకు 5లక్షల మందికి 1 లక్ష నుంచి 4 లక్షల వరకు ప్రభుత్వం నాలుగు రకాల సబ్సిడీ రూపంలో పథకాన్ని రూపొందించి జీవో విడుదల చేసింది

మిగతా 2లో..

## రోడ్డుకు రెండువైపులా ఇసుక లారీలు..!

తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ప్రయాణికులు, ప్రజలు

పట్టించుకోని అధికారులు

2 లో



# కొమ్మాల జాతరకు పోటెత్తిన భక్తులు

దర్శనం కోసం బారులు..

ఆలయం వద్ద కిక్కిరిసిన క్యూలైన్లు



2 లో



## హసన్పర్తి లో రోడ్డు ప్రమాదం

టిప్పరు, టూ వీలర్ ఢీ

ఇద్దరు యువకుల దుర్మరణం



2 లో


# రాజీవ్ యువ వికాసానికి ఆన్‌లైన్‌ల్లో అడ్డంకులు

మొదటి పేజీ తరువాయి..

అర్హులైన లబ్ధిదారులను ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏడు విభాగాల్లో ఎంచుకున్న సబ్ స్కీంలకు రుణాలు మంజూరు చేయనున్నారు. లబ్ధిదారులు ఆన్లైన్లో తమ పేరు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు నెంబర్లను జత చేయాల్సి ఉంటుంది. రేషన్ కార్డు లేని వారికి ఈ స్కీం వర్తించదు. దీంతో లబ్ధిదరులకు కొత్త తలనొప్పి వచ్చింది. ఎంతో మంది నిరుద్యోగ యువత ఏదో ఒక ఉపాధి అవకాశాన్ని అందిపుచ్చుకోవడానికి ఆన్లైన్ సెంటర్లు, మీసేవా కేంద్రాలకు క్యూ కడుతున్నారు.

### రేషన్ కార్డుల లేకుంటే రాజీవ్ యువ వికాసం లేనట్లే..

రాజీవ్ యువ వికాసం స్కీం ద్వారా అర్హులైన లబ్ధిదారులు ఆన్ లైన్ చేసుకోవాలంటే రేషన్ కార్డులు తప్పనిసరిగా చూపిస్తోంది. ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు రేషన్ కార్డు నెంబరును తప్పనిసరిగా నమోదు చేయాల్సి ఉంటుంది. ఆధార్ కార్డులకు రేషన్ కార్డులను అనుసంధానం చేసిన ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం స్కీంలో ఆధార్ నెంబరును నమోదు చేయడంతో ఒకవేళ రేషన్ కార్డు లేకుంటే స్కీంకు వర్తించరు అని చూపిస్తోంది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల కోసం ఆన్ లైన్ లో దరఖాస్తులు స్వీకరించింది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అనంతరం కొత్త రేషన్ కార్డులు వస్తాయనే ఆశాభావంతో పెళ్లి అయిన జంటలు కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. కొందరు తల్లిదండ్రుల నుంచి విడిగా రేషన్ కార్డు కోసం అప్లై చేసుకున్నారు. అయితే ఆన్లైన్, మీసేవా నిర్వాహకులు పాతవాటిలో పేర్లు డిలీట్ చేస్తేనే కొత్త వాటికి పేర్లు నమోదు అవుతాయని చెప్పడంతో తమ పేర్లను రిమూవ్ చేసుకొని కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు కొత్త రేషన్ కార్డులను ఇవ్వకపోవడంతో రాజీవ్ యువ వికాసం స్కీంకు కొందరు అర్హులైన నిరుద్యోగులు కూడా అనర్హులుగా ప్రకటించబడుతున్నారు. ప్రభుత్వ తీరుపై యువత అసహనం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా రేషన్ కార్డు



లింకేజీ తొలగించాలని, లేనిపక్షంలో వెంటనే కొత్త రేషన్ కార్డులను జారీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

### -- ఏడు విభాగాల్లో రాజీవ్ యువ వికాసం లోన్లు..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగులకు లబ్ధి చేకూర్చేందుకు చర్యలు చేపట్టింది. అందులో అగ్రికల్చర్, ఆగ్రో బేస్డ్, యానిమల్ హస్బండరీ, హార్టీకల్చర్, ఇండస్ట్రియల్ సర్వీస్ బిసినెస్, మైనర్ ఇరిగేషన్, ట్రాన్స్ పోర్ట్ సెక్టార్ లలో ఒక్కో విభాగంలో సబ్ కేటగిరీలను ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది. ఎంపిక చేసుకున్న విభాగాలను బట్టి లోన్ ఇస్తారు. బ్యాంకు లింకేజీ ద్వారా లోన్లు ఇస్తూ 80శాతం వరకు సబ్సిడీ కూడా అందుబాటులో ఉంది. దీంతో నిరుద్యోగ లబ్దిదారులు దరఖాస్తు చేసుకోవడానికి క్యూలు కడుతున్నారు. అయితే రేషన్ కార్డు ఉన్నవారికే ఈ పథకం వర్తిస్తుండటంతో లబ్దిదారుల్లో ఆందోళన మొదలైంది. తెలంగాణ ప్రభుత్వం పునరాలోచించి రేషన్ కార్డు నిబంధన తొలగించాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి.




## బలిజ మేడాలమ్మ, గొల్ల కేతమ్మ, మల్లికార్జున స్వామి కళ్యాణం



ఐనవోలు (మార్చ్ 23) సూర్య న్యూస్ : ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవస్థానంలో చివరి ఆదివారం భక్తులు భారీగా తరలి వచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నారు. భక్తులు రుద్రాభిషేకం, ఒగ్గు పూజలతో పట్నం వేసి బోనం సమర్పించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. పెద్దపట్నం, బలిజ మేడాలమ్మ, గొల్ల కేతమ్మ, మల్లికార్జున స్వామి కళ్యాణం వైభవంగా నిర్వహించినట్లు ఈవో అద్దంకి నాగేశ్వరరావు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు నడుమ ఆలయ ప్రాంగణమంతా సీసీటీవీ పర్యవేక్షణలో ఉన్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు మధుమతిదంపతులు,సీఐ రాజగోపాల్, మాజీ గుడి చెర్మన్ సమ్మయ్య,పూజరులు పాల్గొన్నారు.

## కొమ్మాల జాతరకు పోటెత్తిన భక్తులు



గీసుగొండ మార్చి 23 మేజర్ న్యూస్ (సూర్య) జిల్లాలోని ప్రసిద్ధ కొమ్మాల శ్రీలక్ష్మీనరసింహస్వామి జాతర ప్రాంగణం జనసంద్రంగా మారింది.ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులు అధికసంఖ్యలో తరలివ చ్చారు. కొమ్మాల ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయం వద్ద ప్రత్యేక,శీఘ్ర దర్శనాల కోసం క్యూలైన్లలో భక్తులు కిక్కిరిసిపోయారు.సాధారణ దర్శనానికి గంటల కొద్దీ సమయం పట్టింది.సుమారు లక్షకు పైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఈవో నాగేశ్వర్ రావ్ తెలిపారు.జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి ఎడ్లబండ్లపై వచ్చిన భక్తులు రోడ్ల పక్కనే విడిది చేశారు.వరంగల్ నుంచి కొమ్మాల వరకు ఎండ్లబండ్ల రాకపోకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.





## హసన్పర్తి లో రోడ్డు ప్రమాదం

హసన్పర్తి, మార్చి23, మేజర్ న్యూస్ (సూర్య). ఎదురెదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ను టిప్పర్ ఢీకొన్న సంఘటనలో ఇద్దరు యువకులు దుర్మరణం చెందారు. స్థానికులు, హసన్పర్తి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హసన్పర్తి మండలం సీతంపేటకు చెందిన దుర్గం పవన్ కళ్యాణ్ (22), బౌతు మహేష్ (20) వీరిద్దరూ స్నేహితులు. వీరు పత్తి వ్యాపారంలో పనిచేస్తూ ఉండేవారు. ఆదివారం మధ్యాహ్నం దుర్గం పవన్ కళ్యాణ్, బౌతూ మహేష్ లు పల్సర్ బైక్ పైహసన్పర్తి నుంచి సీతంపేటకు వెళ్తున్నారు. ఈ క్రమంలో హసన్పర్తి చెరువు కట్ట మూలమలుపు వద్దకు రాగానే మట్టి లోడుతో వస్తున్న టిప్పర్ ఢీకొంది. ఇద్దరికీ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మరణించారు. సమాచారం తెలుసుకున్న హసన్పర్తి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ట్రాఫిక్ తీవ్ర అంతరాయం కలిగింది. సమాచారం తెలుసుకున్న బంధువులు మృతి చెందిన వారిని చూసి రోదించారు. అక్కడ బంధువుల రోదనలతో విషాదఛాయలు నెలకొన్నాయి. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎం కు తరలించారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రోడ్డుకు రెండువైపులా ఇసుక లారీలు..!



వెంకటాపురం నూగూరు మార్చి 23 సూర్య మేజర్ న్యూస్ :ములుగు జిల్లావెంకటాపురం మండలంలోని చొక్కాల ఇసుక క్వారీ వద్దకు వస్తున్న ఇసుక లారీలు,వీటికి తోడుగా ఇతరలారీలు ప్రధాన రోడ్డుకు రెండు వైపులా విచ్చలవిడిగా వెళ్లడంతో ప్రయాణికులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై రెండు వరుసల్లో లారీలు వెళ్తుండడంతో జనం ప్రయాణం చేయాలంటే జంకుతున్నారు. మండల పరిధిలోని చొక్కాల ఇసుక క్వారీలో ప్రభుత్వం నిర్వహిస్తుంది. దీంతో నిత్యం హైదరాబాద్, తదితర నగరాలు, పట్టణాలకు లారీలు, టిప్పర్లలో ఇసుక రవాణాతో తరలిపోతుంది. నెలన్నర రోజులుగా నిత్యం క్వారీ ల్లో ఇసుక క్వాంటిటీ మునుపటి కన్నా ఎక్కువగా పెంచడంతో లారీలు భారీగా క్యూ కడుతున్నాయి.వేసవికాలం కావడంతో నగరాలు, పట్టణాల్లో ఇళ్ల నిర్మాణాలతో పాటు ఇతర పనులకు ఇసుక అవసరం. దీంతో ఇసుకకు బాగా డిమాండ్ పెరిగింది. లారీలు పెద్దసంఖ్యలో తరలివస్తున్నాయి. దీంతో ట్రాఫిక్ జాం అవుతుంది. ఆయా గ్రామాల్లో రోడ్డుపై నిలిచి ఉండడంతో రోజువారి పనులకు తీవ్ర ఆటంకం కలుగుతుంది. డబుల్ రోడ్డుపై రెండు వరుసల్లో లారీలు ఖాళీ, లోడ్ లారీలు పక్కపక్కనే నిలిచి ఉండడంతో మధ్య నుంచి ప్రయాణించడానికి రోడ్డు లేక జనం అవస్థలు పడుతున్నారు. కనీసం ద్విచక్ర వాహనాలు, ఆటోలు కూడా వెళ్లలేని పరిస్థితి ఉంది.

### సమయ పాలన పాటించని వైనం

గతంలో విధులు నిర్వర్తించిన టీజీఎండీసీ అధికారులు, పోలీసులు సమయపాలన పాటించి ప్రమాదాలకు చెక్ పెట్టారు. సంబంధిత టీజీఎండీసీ, పోలీసుల ఆధ్వర్యంలో ఉదయం, సాయంత్రం వేళల్లో సమయపాలనతో లారీలకు అనుమతి ఇచ్చేవారు. ఉదయం ఆరు గంటల నుంచి 9గంటల వరకు, సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 9గంటల వరకు లారీలను నిలిపి అనుమతి ఇచ్చే వారు. ప్రస్తుతం కూడా మళ్లీ సమయ పాలనను ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.



## ఎంసీపీఐయు ఆద్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి

గీసుగొండ మార్చి 23 మేజర్ న్యూస్ (సూర్య) బ్రిటిష్ సామ్రాజ్య వాదులకు వ్యతిరేకంగా ఉద్యమాలను రగిలిస్తూ స్వాతంత్రం కోసం తన ప్రాణాలను తృణప్రాయంగా పెట్టి బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించిన చరిత్ర కామ్రేడ్ భగత్ సింగ్ అని ఎంసీపీఐయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ గోనె కుమారస్వామి అన్నారు.ఆదివారం గీసుకొండ మండల కేంద్రంలో కామ్రేడ్ భగత్ సింగ్, రాజుగురు,సుగ్దేవ్ 94వ వర్ధంతి కామ్రేడ్ పులి చేరు సుధాకర్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంసీపీఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ గోనె కుమారస్వామి హాజరై కామ్రేడ్ భగత్ సింగ్,రాజగురు,సుగ్దేవ్ చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ 1931 సంవత్సరంలో మునుగు మీసాల వయసులో బ్రిటిష్ సామ్రాజవాదుల కు వ్యతిరేకంగా ఉద్యమాలను రగిలిస్తూ స్వాతంత్రం పోరాడాడని, తన ప్రాణాలను తృణప్రాయంగా పెట్టి బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించిన చరిత్ర కామ్రేడ్ భగత్ సింగ్,రాజు గురు,సుక్ దేవ్ అని కొనియాడారు.నేటి యువత ఆదర్శంగా తీసుకొని ఈ భారత దేశ ప్రజలపై మతోన్మాద మనువాద బిజెపి తీసుకు వస్తున్న నూతన చట్టాలకు వ్యతిరేకంగా యువత పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ్ గూడ సురేష్, కామ్రేడ్ పెండ్యాల మల్లయ్య,కామ్రేడ్ తాబేటి సదానందం,కామ్రేడ్ ఆకుల ప్రసాద్,కామ్రేడ్ భువనగిరి నర్సయ్య, కామ్రేడ్ పెండ్యాల లలిత కామ్రేడ్,భూమాత పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శివంశీ కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



తొర్రూర్ మార్చి 23 మేజర్ న్యూస్ (సూర్య) : ఇంటర్నేషనల్ చెస్ చాంపియన్ షిప్ లో సిల్వర్ మెడల్ సాధించిన శివంశీకను, ఆదివారం హైదరాబాద్ లోని బంజారాహిల్స్ లో ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి నివాసంలో శుభాకాంక్షలు తెలపడం జరిగింది.తొర్రూరు పట్టణానికి చెందిన సతీష్ భవనిల కుమార్తె శివంశీక ఇటీవల అహ్మదాబాద్ లో జరిగిన ఇంటర్నేషనల్ చెస్ ఛాంపియన్షిప్లో సిల్వర్ మెడల్ సాధించి తెలుగు రాష్ట్రాలకు గర్వకారణంగా నిలవడం జరిగిందని,ఈ విజయాన్ని గుర్తించి ఎమ్మెల్యే, శివంశీక ను అభినందించేందుకు ఆమెను ప్రత్యేకంగా ఆహ్వానించి సత్కరించారు. చిన్నారి ప్రతిభను మెచ్చుకొని, భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ,మన రాష్ట్రంలోని చిన్నారులు ప్రపంచ స్థాయిలో తమ ప్రతిభను చూపిస్తూ గొప్ప విజయాలను సాధించడం ఎంతో అభినందనీయమని అన్నారు.ఆమె సాధన, కృషి ఆదర్శంగా నిలుస్తుందని ఇటువంటి యువ ప్రతిభావంతులకు ప్రభుత్వం అన్ని విధాల సహకరించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. ఆమెకు మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు నేను నా మద్దతును అందిస్తాను అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శివంశీక తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, చెస్ కోచ్ క్రీడా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నృసింహస్వామి ఆలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం



### భూపాలపల్లి శాసనసభ్యులు జీఎస్ఆర్ రూ.200 లక్షలతో కొడవటంచ ఆలయంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రేగొండ,మార్చి 23,మేజర్ న్యూస్ (సూర్య) : కొడవటంచ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు అన్నారు. రేగొండ మండలం కొడవటంచ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో రూ.200 లక్షలతో పలు అభివృద్ధి పనులకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మితో కలిసి ఎంఎల్ఏ జీఎస్సార్ ఆదివారం శంకుస్థాపన చేశారు. అంతకుముందు ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ నిర్వాహకులు, పూజారులు మేళ తాళాలు,పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కాటేజీలు, టాయిలెట్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... భక్తులు కోరిన కోర్కెలను తీర్చే కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికే రూ.12.15 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులు



నిర్విరామంగా జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, ఉమ్మడి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య,ఆలయ కమిటీ చైర్మన్ ముల్కనూరి భిక్షపతి, ఆలయ కార్యనిర్వహణాధికారి మహేష్,ఆలయ కమిటీ సభ్యులు,నేతలు ఎన్ఎస్ఆర్ అధినేత సంపత్ రావు,పున్నం రవి,తిరుపతి,రవి, వీరబ్రహ్మం, పలువురు జిల్లా,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువజన నాయకులు, గ్రామస్థులు, అధికారులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



ఏటూరునాగారం. మార్చి 23 మేజర్ న్యూస్ సూర్య: మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క ఆదేశాలమేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలమేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న మరియు ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆదివారం రోజున లబ్ధిదారులకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు.మంతెన రమాదేవి-22500, జాడి పుల్లయ్య- 60,000,బండారి రాము- 21000,రమేష్ కనకాల-60000బాస రాజ్ కుమార్-60000,మునిగాల సుమలత-27000/- పెండ్యాల స్వరూప- 16000,చెరుకు నరేష్-30000,కొండగొర్ల సమ్మక్క- 20500 గల లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేసినారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయాబ్ ఖాన్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్,జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్,జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, మాజీ జడ్పీటీసీ నామాకరం చంద్ గాంధీ,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య,జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ గౌస్ పాషా, చేల వినయ్, వంగపండ్ల రవి,మండల ఉపాధ్యక్షులు ఎండీ రియాజ్,వీసం నర్సయ్య,శివాలయం చైర్మన్ మాడుగురి ప్రసాద్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గద్దల నవీన్,ఎండీ సలీం,మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు సిరాజ్,తాళ్ళాపెల్లి నరేందర్,టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ల తరుణ్,పడిదాల హన్మంత్,ముస్తఫా,సద్దాం, ఇర్సవడ్ల కిరణ్,సంపత్,గికూరు భాగ్య,వికాస్, రమేష్ పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డికి ఘన సన్మానం

### రంగశాయిపేటలో మొక్కులు చెల్లించుకున్న శ్రీపాల్ రెడ్డి

వరంగల్ , మార్చి23 మేజర్ న్యూస్(సూర్య): ఖిల్లా వరంగల్ మండలం రంగశాయిపేట లో ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. రంగశాయిపేట్ బూతు నెంబర్ 44 కు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శ్రీపాల్ రెడ్డి రంగశాయిపేటకు వచ్చి బొడ్రాయి మరియు మహంకాళి అమ్మవారి ఆశీర్వాదం తీసుకుని ప్రచార కార్యక్రమం ప్రారంభించారు.ఎమ్మెల్సీ ఎన్నికలలో విజయం సాధించిన తర్వాత అదివారం రంగశాయిపేట కు వచ్చి బొడ్రాయి దగ్గర 101 కొబ్బరికాయలు సమర్పించారు. అనంతరంమహంకాళి అమ్మ వారి ఆలయ పూజారి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దామెర కొండ సదానందం అధ్యక్షతన సన్మాన సమావేశము నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్సీ హింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సంబంధించిన అన్ని సమస్యలను తీర్చడానికి ప్రయత్నిస్తానని , అనునిత్యం ప్రభుత్వంతో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తానని, మండలిలో ఉపాధ్యాయుల గొంతుకనై ఉంటానని అన్నారు.నా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగసాయిపేట బూత్ ఇన్చార్జులు వరంగల్ జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్ రెడ్డి, మహబూబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి, హన్మకొండ జిల్లా అధ్యక్షులు మందల తిరుపతి రెడ్డి ,వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ గోపాల్ పింగిలి విజయపాల్ రెడ్డి గీసుకొండ అధ్యక్షులు కల్లూరి వెంకటేశ్వర్లు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వల్లాజి నరసింహస్వామి వర్ధన్నపేట అసోసియేట్ అధ్యక్షులు, తమ్మి దయాకర్ , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మిత్తింటి శ్రీనివాస్ కందకట్ల రాకేష్ , జిల్లా ఉపాధ్యక్షులు కోతుల కుమార్, వేల్పుల కొమరయ్య పాక కుమార్ బొమ్మెర కుమార్.వివిధ మండలాల అద్యక్షులు, కమిటీ సభ్యులు ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.

## ఐపిఎల్ బెట్టింగ్‌లకు పాల్పడితే

# కఠిన చర్యలు : పస్రా ఎస్ఐ

గోవిందరావుపేట, మార్చ్ 23 ( మేజర్ న్యూస్ సూర్య) : ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్ లు జరుగుతున్న సందర్భంగా ఎవరైనా బెట్టింగ్ లు, అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడితే కఠన చర్యలు తప్పవని పస్రా ఎస్సై ఎ. కమలాకర్ హెచ్చరించారు. ప్రస్తుత కాలంలో బెట్టింగ్ యాప్స్ తో ఆన్లైన్ బెట్టింగులు పెట్టి లక్షల్లో డబ్బులు పోగొట్టుకొని అప్పుల పాలైన యువత ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు చూస్తూనే ఉన్నామన్నారు. అలాంటి ఘటనలు జరగకుండా చూసుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రధానంగా తమ పిల్లలు ఏమిచేస్తున్నారో ఎప్పటికప్పుడు గమనించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని, అవసరాలకు మించి వారికి



డబ్బులు ఇవ్వకూడదని సూచించారు. సరదాగా కోసం ప్రారభమైన బెట్టింగ్ వ్యసనంగా మారి జీవితాలను నాశనం చేస్తుందని, మండలంలో ఎక్కడైనా ఎవరైనా బెట్టింగ్ కు పాల్పడితే 100కు డయల్ చేయాలని లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మొబైల్ ఫోన్లో బెట్టింగ్ యాప్ ఉన్న, ఎలాంటి బెట్టింగ్ చర్యలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో బెట్టింగ్లకు పాల్పడే వారి సమాచారాన్ని అందించాలని, సమాచారం ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. సమాచారం అందించే వారికి పారితోషకం అందిస్తామని ఎస్సై ఏ. కమలాకర్ తెలిపారు



### హేమాచల క్షేత్రంలో

## భక్తుల సందడి

మంగపేట, మార్చి 23, సూర్య(మేజర్ న్యూస్):రెండవ యాదగిరిగుట్టగా ప్రసిద్ధి గాంచిన మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహ స్వామి ఆలయం ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులతో సందడిగా మారింది. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి మరియు ఆలయం యొక్క ప్రత్యేకను భక్తులకు వివరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఈఓ సత్యనారాయణ, సిబ్బంది శేషు, అజయ్, గణేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజులను బీసీ డి నుంచి ఏకు మార్చాలి

### మత్స్య సంపద అభివృద్ధి అమలుకై 1000 కోట్ల నిధులు మంజూరు చేయాలి

### ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య ముదిరాజ్

స్టేషన్ ఘనపూర్, మార్చి 23,మేజర్ న్యూస్(సూర్య): అభయహస్తంలో పేర్కొన్న జీవో నెంబర్ 15, తేదీ 19 ఫిబ్రవరి 2009 ప్రకారం ముదిరాజులను బిసి డి నుండి బీసీ ఏ లోకి మార్చడం జరగాలని సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం రాష్ట్ర బీసీ కమిషన్ ద్వారా పరిష్కరించడానికి ఆదే శాలు జారీ చేసినందున పై హామీని అమలు చేయడానికి ప్రభుత్వం సహకరించాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య ముదిరాజ్ కోరారు. ఆదివారం ముదిరాజుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరుతూ ముదిరాజ్ మహాసభ ఆధ్వ ర్యంలో మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య మాట్లాడుతూ తెలంగాణలో అత్యంత ప్రాచీన అధిక జనాభా గల ముదిరాజులం సమాజంలో అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నామని అన్నారు. ప్రభుత్వం చేసిన సమగ్ర కులగణనలో ముదిరాజులే ఎక్కువగా ఉన్నారని తేలడం జరిగిందన్నారు. అలాంటి ముదిరాజులు సమాజంలోని సామాజిక, ఆర్థిక,రాజకీయ, రంగాలలో ఇంత తక్కువ స్థాయిలో ప్రాతినిధ్యం ఉన్న విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తున్నామన్నారు. 2023 లో జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల మేనిఫెస్టోలో మీరు ఇచ్చిన హామీల ప్రకారం ముదిరాజుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ముదిరాజుల అభివృద్ధి కోసం ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఏర్పాటు చేస్తూ ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలి పారు. ఈ సొసైటీ కి



సంవత్సరానికి 1000 కోట్ల నిధులు ప్రభుత్వం కేటాయించాలని విజ్ఞప్తిచేశారు.మత్స్యకారుల హక్కులకు సంబంధించి మత్స్యకార సామాజిక వర్గాల మధ్య పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు తెలంగాణ మత్స్య అభివృద్ధి బోర్డు ఏర్పా టు చేయాలని కోరారు. మత్స్య సంపద అభివృద్ధి అమలుకై 1000 కోట్ల నిధులు మంజూరు చేసి 75 శాతం సబ్సిడీతో సంక్షేమ పథకాలు చేపట్టాలని కోరారు. తెలంగాణ మత్స్యఅభివృద్ధకోసం తెలంగాణమత్స్య కోఆపరేటివ్ ఫెడరేషన్ కు వెంటనే ఎన్నికలు జరిపి చైర్మన్, పాలక మండలి నియమించాలన్నారు. మత్స్య పారిశ్రామి క సహకార సంఘాల ఎన్నికల కమిటీలు సంపూర్ణంగా పూర్తి చేయాలని, హైదరాబాద్ కోక పేటలో చేపట్టిన నిర్మాణానికి ప్రభుత్వం తరపున నిధులు మంజూరు చేయించాలన్నారు. ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం 100 శాతం మత్స్యకారులకు చేరే విధంగా పంపిణీ చేపట్టాలని, దానికి సమానమైన నగదును సొసైటీలకు అంద జేయాలని తెలిపారు. రాజకీయరంగంలో ముదిరాజు ప్రాతినిధ్యం పెంచడానికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని, తెలం గాణ శాసనమండలిలో మూడు స్థానాలు, రాజ్యసభ లో ఒక స్థానం, 10 శాతం కార్పోరేషన్లలో ముదిరాజులను చైర్మన్లుగా నియమించాలని కోరారు. పై సమస్యలన్నీ ప్రభుత్వం దృష్టికి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో జనగామజిల్లా మత్స్యశాఖ చీఫ్ ప్రమోటర్ నీల రాజు, జిల్లా కార్యదర్శి కట్ల సదానందం, స్టేషన్ ఘనపూర్ మత్స్య సొసైటీ చైర్మన్ నీల సోమన్న,మండల గౌరవఅధ్యక్షుడు ముదిరాజ్ మహాసభ నాయకులు గొడుగు శ్రీనివాస్, లింగనబోయిన శ్రీనివాస్,పెసరు సారయ్య, నారబోయిన గోపాల్, నీల రాజు, నీల పర్శరాములు, నీల సాంబ రాజు, పొన్నం నాగరాజు, రఘు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మనువాదంలోనే అసమానతలు



## ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న

హన్మకొండ , మార్చి 23, మేజర్ న్యూస్ సూర్య: ప్రపంచంలో ఏ మతంలో మనుష్యుల మధ్య అసమానతలు లేవని కేవలం మనువాదంలోనే అసమానతలున్నాయని వాగ్గేయకారుడు, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న అన్నారు. ఆదివారం హన్మకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో జరిగిన ఎస్ఎఫ్ఐ ఉమ్మడి వరంగల్ జిల్లా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనానికి ఎస్ఎఫ్ఎ మాజీ నాయకులు డాక్టర్ రంగారావు, సారంపల్లి వాసుదేవరెడ్డి, ఈసంపల్లి బాబు, అరుణశ్రీలు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. సమ్మేళనానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న మాట్లాడుతూ మతం పేరిట జరుగుతున్న దౌర్జన్యాన్ని ఎండగట్టాలన్నారు. మనువాదాన్ని ఓడించడానికి ఎస్సీలు, బీసీలు మాత్రమే కాదని, అగ్రవర్ణాల్లోని ప్రగతిశీల భావాలున్న వారందరినీ కలుపుకుపోవాలన్నారు. మా మాష్టారు వెంకట్ రెడ్డి వల్లే నేను ఎస్ఎఫ్ఐలో చేరానని గుర్తు చేశారు. ఎస్ఎఫ్ పేరు వినగానే నా మనస్సు విశాలమవుతుందన్నారు. సాధారణంగా బతకడం కూడా విలువైనదని ఎస్ఎఫ్ఐ నేర్పిందన్నారు. మనిషిని, మనిషిగా ఉన్నతీకరించేలా చూడాలన్నారు. ప్రస్తుతం కులం పిచ్చి పెరిగిందన్నారు. కుల రహిత సమాజాన్ని కోరుకోవాలన్నారు. త్యాగధనులను ప్రపంచం మరిచిపోదన్నారు. దుర్మార్గం అనేది తాత్కాలికంగానే భయపెడుతుందన్నారు. శ్రామిక ప్రజలతో నడవడమే చైతన్యమన్నారు. వారంలో ఒక్కరోజన్న మీ బిడ్డల్ని పనిచేయమని చెప్పండని కోరారు. మనిషిగా సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాలన్నారు.

## డీలిమిటేషన్ సమాఖ్య స్ఫూర్తిపై దాడి

## ప్రొఫెసర్ నాగేశ్వర్

డీలిమిటేషన్ భారత సమాఖ్య స్ఫూర్తిపై దాడి: ప్రొఫెసర్ డాక్టర్ కె. నాగేశ్వర్ కేంద్రం చేయాలనుకుంటున్న డీలిమిటేషన్ భారత సమాఖ్య స్ఫూర్తిపై దాడిగా మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ నాగేశ్వర్ అభివర్ణించారు. చెన్నైలో డిలిమిటేష్న ఒక సమావేశం జరిగిందని, డిలిమిటేషన్ దేశ సమాఖ్య స్ఫూర్తిపై దాడి చేస్తుందని, ఈ దాడిని ఏ శైలిలో ప్రజలకు వివరించగలం అని ప్రశ్నించారు. భిన్నత్వంలో ఏకత్వం అనేది భారత దేశ ఔన్నత్యాన్ని చాటిందని, అలాంటి దేశంలో నేడు ఒకే జాతి, ఒకే మతం, ఒకే ఎన్నికలు అంటూ కొత్త విధానాలను ప్రవేశపెడుతున్నారన్నారు. మతాన్ని వ్యతిరేకించడం కాదని, మత ఉన్మాదాన్ని వ్యతిరేకించాలన్నారు. దేశంలో లౌకికవాదం, స్వేచ్ఛపై దాడి జరుగుతుందన్నారు. సమాజంలో అసమానతలను ప్రశ్నించడాన్ని ఎస్ఎఫ్ నేర్పిందన్నారు. దేశంలో 22కోట్ల మంది ప్రజలు రూ.375 దినసరి వేతనంతో జీవిస్తున్నారని, గౌతంఅదానీ మాత్రం శ. 1,600 కోట్ల వేతనం తీసుకుంటున్నారని. ఈ అసమానతలకు కారణం ఏమిటి అని ప్రశ్నించారు.

### ఆలోచనల సంగ్రామంలో భాగస్వాములు కండి..

సమాజంలో జరిగిన ఆలోచనల సంగ్రామంలో భాగస్వాములు కావాలని ప్రొఫెసర్ నాగేశ్వర్ పిలుపునిచ్చారు. ఆధిపత్యాన్ని ప్రశ్నించడం విద్యార్థి ఉద్యమం నేర్పిందన్నారు. ఆలోచనలకు విరామం లేదన్నారు. ఎస్ఎఫ్ఐలో మనం ఎలా వున్నాం.. ఇప్పుడు బయటకు వచ్చాక ఎలా ఉంటున్నామనేది ఆలోచించాలన్నారు. మనల్ని మనం సింహావలోకనం చేసుకోవాలన్నారు. మానవ సేవే మాధవ సేవ అని ప్రపంచంలో చాలా గ్రంధాలు చెబుతున్నాయన్నారు.



ఆచరణలో మాత్రం ఇందుకు భిన్నంగా జరుగుతుందన్నారు. 'పుట్టుక నీది బతుకంతా 'సమాజానిది' అని చాటి చెప్పిన కాళోజీ కళాక్షేత్రంలో ఈ సమ్మేళనం నిర్వహించుకుంటున్నామని, ఈ సమ్మేళనంలో ఒక కార్యచరణను నిర్దేశించుకొని ముందుకు కదలాలన్నారు. నాడు విద్యార్థి ఉద్యమాలు అంతర్జాతీయంగా జరిగాయి : ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు జి. రాములు 1960–70మధ్యకాలంలో విద్యార్థి ఉద్యమాలు అంతర్జాతీయ స్థాయిలో జరిగాయని, ఫ్రాన్స్, వియత్నాం, కంపూచియలో ఉద్యమాలు పతాకస్థాయిలో జరిగాయని జి.రాములు తెలిపారు. విద్యార్థి ఉద్యమాలే వ్యక్తిత్వ వికాసాన్ని కలిగిస్తాయన్నారు. నాడు హన్మకొండ కుమార్ పల్లిలో వామపక్ష కేంద్రంగా ఉందని, అక్కడే ఎస్ఎఫ్ఎఐలో చేరి హాస్టల్స్, ఆరట్స్ కాలేజీ, కాకతీయ యూనివర్సిటీలలో విద్యార్థి ఉద్యమాన్ని పటిష్టం చేశామన్నారు. ఇలాంటి విద్యార్థి సమ్మేళనాలు కొనసాగాలని కోరారు. సమ్మేళనం ప్రారంభానికి ముందు ఎస్ఎఫ్ఐ పతాకాన్ని జి రాములు ఆవిష్కరించారు. ఈ సమ్మేళనంలో తెలంగాణ గ్రంధాలయ పరిషత్ ఛైర్మెన్ మహ్మద్ రియాజ్, ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. వీరయ్య, కెయు మాజీ వైస్ ఛాన్సర్ డాక్టర్ రమేశ్. జి. రాములు. ఎ నర్సింహారెడ్డి, డాక్టర్ పసునూరి రవీందర్, తాళ్ల నాగరాజు, కె. సారయ్య, జి. ప్రభాకర్రెడ్డి, సిహెచ్.రంగయ్య, టి ఉప్పలయ్య, కోల వెంకటేశ్వర్లు, శేషగిరిరావు, రాగుల రమేష్, మేరుగు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గండ్ర ను మర్యాదపూర్వకంగా కలిసిన పర్యాటకశాఖ అధికారులు



భూపాలపల్లి రూరల్ మార్చి 23 మేజర్ న్యూస్ సూర్య: కొడవటంచ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో టూరిజం శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి పనుల శంకుస్థాపనకు ముఖ్య అతిథి గా హాజరైన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ను కొడవటంచలో శనివారం జిల్లా టూరిజం అధికారి చిర్ర రఘు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. గొడవటంచ దేవస్థానానికి 200 లక్షలు అదేవిధంగా గణపురం టూరిజం అభివృద్ధి కోసం 300 లక్షల నిధులు విడుదల చేయడం జరిగిందని జిల్లా టూరిజం అధికారి చిర్ర రఘు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎల్ విజయలక్ష్మి ,కొడవటంచ ఆలయ ఛైర్మన్ మల్కనూరి భిక్షపతి కొడవటంచ ఆలయ ఈ ఓ మహేష్ టూరిజం డిఈ ధన్ పాల్, ఏ ఈ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పన్ను వసూళ్ల తీరును పరిశీలించిన కమిషనర్

## ఆకస్మికంగా తనిఖీల ద్వారా పన్ను వసూళ్ల పరిశీలన

వరంగల్ టౌన్, మార్చి 23 ,మేజర్ న్యూస్ సూర్య: పన్నుల చెల్లింపుల తీరును ఆదివారం కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి పన్నులు స్వీకరిస్తున్న తీరును పరిశీలించారు.పన్నుల చెల్లింపునకు ఈ నెల చివరి తేదీ గడువు ఉన్న నేపథ్యం లో నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకోవాలన్న సి డి ఎం ఏ ఆదేశాల మేరకు నగరం లోని మండి బజార్, వరంగల్ చౌరస్తా స్టేషన్ రోడ్ ,హంటర్ రోడ్, ఖాజీపేట ప్రాంతాల్లో పన్ను వసూళ్ల తీరును కమిషనర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పన్ను వసూళ్ల లక్ష్యాన్ని చేరుకోవడానికి కాజీపేట సర్కిల్ పరిధిలో 6 కాశీబుగ్గ సర్కిల్ పరిధిలో 5 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పన్ను వసూళ్ల తీరును పర్యవేక్షించడం జరుగుతుందని ప్రాపర్టీలు చెల్లించని బడా బకాయి దారులకు ఇప్పటికే రెడ్ నోటీసులు అందించడం జరిగిందని పన్నులు చెల్లించని పక్షంలో వారి ఆస్తులను జప్తు చేయడం జరుగుతుందని తెలిపారు. చాలా కాలం నుండి పన్నులు చెల్లించని గృహ యాజమాన్యాలకు నోటీసులు అందజేయడం జరిగిందని అయినను పన్నులు చెల్లించని వారికి రెడ్ నోటీసులు అందజేసి ఆస్తులు జప్తు చేస్తామని పేర్కొన్నారు. ప్రజలు బల్దియాకు సహకరించి నిర్దిష్ట గడువులోగా పన్నులు చెల్లించాలని కమిషనర్ నగర ప్రజలను కోరారు. ఈ క్రమం లో కమర్షియల్ దుకాణ యాజమాన్యాల నుండి రూ. 1 లక్ష 57 వేలు వసూళ్లు జరిపినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి ఎంహెచ్ఓ డా. రాజేష్, పన్నుల అధికారి రామకృష్ణ, శానిటరీ ఇన్స్పెక్టర్ గోల్కొండ శ్రీను, ఆర్ ఐ లు లింగమూర్తి, సోహైల్ తదితరులు పాల్గొన్నారు






స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్ సర్వీస్ బుక్ పోయినది

నా పేరు పోచంపల్లి లక్ష్మి, భర్త క్రీ॥శే.వీరారెడ్డి
స్వాతంత్ర్య సమరయోధులు
హనుమకొండ జి॥ నడికుడ మం॥ వరికోలు గ్రా॥
నా స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్ సర్వీస్ బుక్
పిపిఒ నెం॥ MHAFF9219750
గల సర్వీస్ బుక్ పోయినది
ఎవరికైనా దొరికినచో...
ఈ క్రింది ఫోన్ నెంబరుకు సంప్రదించగలరు

పోచంపల్లి లక్ష్మి భర్త: క్రీ॥శే. వీరారెడ్డి
గ్రా॥ వరికోలు మం॥ నడికుడ
జి॥ హనుమకొండ
సెల్ నెం : 9912212927



## విద్యుత్ ఘాతంతో ఇల్లు దగ్ధం

### రు. 8 లక్షల ఆస్తి నష్టం




కాటారం, మార్చి 23, మేజర్ సూర్య న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటార మండలం దేవరాం పల్లి గ్రామంలో విద్యుత్ ఘాతంతో జిముడ దుర్గమ్మ అనే వృద్ధురాలు ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. చుట్టుపక్క వాళ్ల వచ్చి మంటలను ఆర్పేటప్పటికీ ఇల్లు పూర్తిగా కాలిపోయింది. ప్రమాదంలో ఇల్లు కాలిపోవడంతో జిముడ దుర్గమ్మ కన్నీరు మున్నీరుగా విలిపించింది. ఇంట్లో ఎవరు లేని సమయంలో కరెంట్ షాక్ తో ఇల్లు కాలిపోవడంతో వస్తువులతో పాటు, నగదు బంగారు ఆభరణాలు, పత్తి బస్తాలు, ఇంట్లోని వస్తువులన్నీ మంటల్లో పూర్తిగా కాలిపోయాయి. సుమారు రూ. 8 లక్షల ఆస్తి నష్టం జరిగినట్టు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి గ్రామస్తులు తెలపడంతో వారి ఆదేశాల మేరకు వ్యక్తిగత సహాయకులు ప్రవీణ్ కాలిపోయిన ఇల్లును సందర్శించారు. బాధితురాలకు సరుకులు అందజేసి ఆర్థిక సాయం చేశారు. జిల్లా కలెక్టర్, మండల రెవెన్యూ అధికారులకు, ట్రాన్స్కో, ఫైర్ అధికారులతో మాట్లాడారు. ప్రవీణ్ వెంట మాజీ సర్పంచ్ అయిలినేని నవీన్ రావు, గంధం భీమయ్య, బాలరాజు, నూకల సారయ్య, పాగే సురేష్, సమ్మయ్య, కుమ్మరి నగేష్, జాడీ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువత ఖాళీసమయాన్ని బెట్టింగులకు వాడకండి

### ఎస్ఐ రమేష్ బాబు




నెల్లికుదురుమార్చ్ 23 మేజర్ న్యూస్ (సూర్య) : యువత పరీక్ష లు ముగిసాయని వారికున్న ఖాళీ సమయాన్నిబెట్టింగులకువాడకండి అనిఎస్సై రమేష్ బాబు అన్నారు. ఆదివారంమండల కేంద్రంలో సూర్యప్రతినిధితో ఎస్సై మాట్లాడు తూ పరీక్షలు ముగిసిన యువత ఖాళీ సమయంలో ఈజీగా డబ్బు లు సంపాదించవచ్చు అనిబెట్టింగు లకు అలవాటు పడుతున్నారని, ఐపీఎల్ స్టార్ట్ అయిన నేపథ్యంలో యువత బెట్టింగులకు ఎక్కువ మక్కువ చూపే అవకాశం ఉన్నందునజా గ్రత్తగా వ్యవహరించాలని అన్నారు.ఐపీఎల్ జరిగే సమయంలో ఎవరో ఒకరు డబ్బులు గెలిచారనిఆశతో అమాయ కత్వంతో ఎక్కువ మొత్తంలో బెట్టింగులకుపెట్టేసికుటుంబాన్ని వీధిన పడేసే అవకాశంఎక్కువగాఉందని అన్నారు.యువతకు ఉన్న ఖాళీ సమ యాన్ని తల్లిదండ్రులకు సహాయం చేయడంలోనూలేదంటే పై స్థాయికి ఎదగడానికిఏదో ఒక కోచింగ్ తీసుకో వడంలోనోసమయాన్ని కేటాయించా లని సూచించారు. అనవసరంగా బెట్టింగుల పేరుతోఅధిక మొత్తంలో డబ్బులు పోగొట్టుకొని ఆత్మహత్యలు చేసుకునికుటుంబానికి తీవ్ర నష్టం తెచ్చే సంఘటనలుఎన్నో చూస్తున్న ప్పటికీఅవేమీ పట్టించుకోకుండాఒక తప్పుడు ఆలోచనతో కుటుం బాన్నిఆ గాధం లోకి నెట్టు వేయొద్దని హెచ్చ రించారు.వేసవి సెలవులలో స్నేహితు లతో కలిసి ఈతకు వెళ్లి ప్రమాదాలు తెచ్చుకోకూడదని హెచ్చరించారు.

# ఒకే దేశం ఒకే ఎన్నిక



ఏటూరునాగారం. మార్చి 23.మేజర్ న్యూస్ సూర్య : భారతీయ జనతా పార్టీ ఏటూరు నాగారం మండల కార్యాలయంలో ఆదివారం రోజున ఒకే దేశం ఒకే ఎన్నిక సమావేశం నిర్వహించారు, ఒకే దేశం ఒకే ఎన్నిక సమావేశ కార్యాశాలను మండల అధ్యక్షులు వినుకొల్లు చక్రవర్తి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగినది దీనికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం హాజరై ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూఒకే దేశం ఒకే ఎన్నిక కార్యక్రమం భారతదేశంలో ఒకేసారి ఎన్నికలు నిర్వహించుటకు ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఒకే దేశం ఒకే ఎన్నిక అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని దీని ద్వారా కేసారి ఎన్నికలు జరిగితే ఆదేశం ఆర్థికంగా అభివృద్ధి పరంగా ప్రజాధనం వృధా జరగదని పరిపాలన సైతం వేగంగా జరుగుతుందని ప్రభుత్వ అధికారులు సైతం ప్రజల కు అందుబాటులో ఉంటారని ప్రజలు సైతం ఇలాంటి డబ్బు ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకుంటారని దీనివల్ల సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకుంటారని మనమందరం ఒకే దేశం ఒకే ఎన్నికను స్వాగతించి మండల స్థాయిలో బూతు స్థాయిలో విస్తృత ప్రచారం చేసి పార్టీలకు అతీతంగా యువకులను మేధావులను బాగాసామ్యం చేసుకొని వారి సహకారంతో ప్రజలను చైతన్యం చేయాలని కోరారు ఇది ఒక మంచి కార్యక్రమం అని ప్రజలందరికీ వివరించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఒకే దేశం ఒకే ఎన్నిక జిల్లా కన్వీనర్ జినుకుల కృష్ణకర్, మండల ఇంచార్జ్ భర్త పురం నరేష్, మరియు ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి రామరాజు నేత జిల్లా గిరిజన మోర్చా గండ పెల్లి సత్యం, అధ్యక్షులు ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సత్యనారాయణ, మండల కన్వీనర్ కందడి ఎలేందర్ రెడ్డి,కో కన్వీనర్ కర్ణ సంపత్, మండల ప్రధాన కార్యదర్శి గద్దల ప్రణయ్ సీనియర్ నాయకులు ఎర్రల్ల ఎల్లయ్య,మండల కార్యదర్శి నరాల రవి మండల గౌరవ సలహాదారులు బొల్లె శ్రీను,అటిక నాగేశ్వరరావు కన్నాయి గూడెం సత్యం,లొట్టపిట్ట అజిత్ బోడరాజు,జనగం ఆనంద్ పాల్గొన్నారు.

## సిసి రోడ్ నిర్మాణ పనులను ప్రారంభించిన పిఎసిఎస్ చైర్మన్ కరుణాకర్ రావు



జఫర్ గడ్, మార్చి 23 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని ఓబులాపూర్ గ్రామంలో ఎం జి ఎన్ ఆర్ ఈజీఎస్, సిజిఎఫ్ నిధుల నుండి 45 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్ పనులు, అలాగే ఎమ్మెల్యే కడియం శ్రీహరి సిడిఎఫ్ నిధుల నుండి మంజూరైన 10 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డు పనులను ఆదివారం పిఎసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యే సహకారంతో రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు తెచ్చి కృషి చేస్తానని తెలిపారు. 55 లక్షల రూపాయల సిసి రోడ్ నిర్మాణ పనులకు నిధులు ఇచ్చిన ఎమ్మెల్యే కరెన్సీ గారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గార్లపాటి నీరజరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ వాంకుడోత్ శంకర్ నాయకులు. వంగాల దయాకర్ గబ్బేట శివయ్య మొగులగాని కుమారస్వామి, రవి, బురుగు రాజు, లోంక మహేందర్ రాజు అజ్జురి వెంకన్న అవధూత కృష్ణమూర్తి, గబ్బెట దేవదాస్ అలగోజు శేఖర్ ,మొగలగాని అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## జిపి వర్కర్స్ రాష్ట్ర 2వ మహాసభలను జయప్రదం చేయండి

తొర్రూర్ మార్చి 23 మేజర్ న్యూస్ (సూర్య) : గ్రామపంచాయతీ కార్మికుల హక్కుల కోసం పోరాడుతున్న తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (టి యు సి ఐ అనుబంధం) ఏప్రిల్ 5న నారాయణపేట జిల్లా కేంద్రంలో జరుగు రాష్ట్ర 2వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. యూనియన్ రాష్ట్ర మహాసభల ప్రచారంలో భాగంగా తొర్రూర్ మండలం లోని హరిపిరాల, చీకటయపాలెం, మటెడ్, వెంకటాపూరాా తదితర గ్రామాలలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కార్మికుల నుద్దేశించి రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల మొదటి తారీఖున జిపి ఉద్యోగులకు వేతనాలు ఎందుకు ఇవ్వటం లేదని అన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ ప్రతి నెల 1న జీతాలు ఇవ్వాలని డిమాండ్ రవి చేశారు. నెల నెల కార్మికుడికి వేతనాలు చెల్లించటంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.2016 లో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పును రాష్ట్ర ప్రభుత్వం ఉల్లంఘిస్తుందని అన్నారు. పీఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో గ్రామపంచాయతీ కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల ఎదుర్కొంటున్న తదితర సమస్యలను చర్చించి భవిష్యత్తు ఉద్యమ కర్తవ్యాలను రూపొందించుకోవడం కోసం నారాయణపేట జిల్లా కేంద్రంలో జరుగు రాష్ట్ర రెండవ మహాసభలను జయప్రదంచేయాలని ఆయన పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు పాడియా బికు జిల్లా నాయకులు గుండాల సోమనర్సయ్య, బుచ్చిలింగం, లింగమూర్తి, వెంకన్న, యాకయ్య, రాములు, పాషా, సోమయ్య, వెంకటయ్య సోమయ్య,లక్ష్మి తదితరులుపాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో మహిళా సంక్షేమానికి పెద్ద పీట



గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

రూ.13.35 కోట్లతో మండలంలో

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

మహిళా సంఘాలకురూ.6,91,26,525 జంబో చెక్కుల పంపిణీ





గణపురం రూరల్ మార్చి 23 మేజర్ న్యూస్ సూర్య: ప్రజా ప్రభుత్వంలో మహిళా సంఘాలకు పెద్దపీట వేస్తున్నామని అన్ని గ్రామాల సమగ్రాభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సుడిగాలి పర్యటన చేశారు. రూ.13.35 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. లక్ష్మారెడ్డిపల్లి, బుర్రకాయలగూడెం గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గణపురం గ్రామ పంచాయతీ లో రూ.6,91,26,525 విలువైన జంబో చెక్కులను మహిళా సంఘాలకు అందజేశారు. మహిళల ఆర్థిక సాధికారతకు ప్రజా ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. మునుపెన్నడూ లేనివిధంగా మొదటిసారి మహిళా సంఘాలకు రుణ భీమా, ప్రమాద భీమా పథకాన్ని ప్రవేశపెట్టింది ప్రజా ప్రభుత్వమని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అన్నారు.మైలారం ఎస్సీ కాలనీలో రూ.9 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, రూ.300 లక్షలతో పీడబ్ల్యుడి రోడ్డు అయోధ్యపూర్ వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు గాంధీనగర్ లో రూ.4 లక్షలతో సీసీ రోడ్డు, రూ.10 లక్షలతో మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్ వయా స్మశానవాటిక వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు.కర్కపల్లి లో రూ.5 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ,లక్ష్మారెడ్డిపల్లి లో రూ.5 లక్షలతో సీసీ రోడ్డు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి .గణపురం లో రూ.40.50 లక్షలతో ఎస్సీ కాలనీ మరో రూ.19.50 లక్షలతో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు బుద్దారం లో రూ.72 లక్షలతో సైడ్ డ్రైనేజీ, రూ.200 లక్షలతో బుద్దారం నుండి పొట్టిగుట్ట వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు సీతారాంపూర్ లో రూ.15 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు.అప్పయ్యపల్లి లో రూ.10 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు నగరంపల్లి లో రూ.10 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ధర్మారావుపేట లో రూ.5 లక్షలతో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు.పరుశురాంపల్లి లో రూ.5 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు వెంకటేశ్వర్లపల్లి లో రూ.5 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు.జంగుపల్లి లో రూ.5 లక్షలతో కమ్యూనిటీ హాల్ ప్రహరీ గోడ, ఫ్లోరింగ్ నిర్మాణ పనులకు .రవినగర్ లో రూ.5 లక్షలతో కమ్యూనిటీ హాల్ ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.బస్వరాజుపల్లి లో రూ.10 లక్షలతో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. చెల్పూరు లో రూ.10 లక్షలతో సీసీ రోడ్లు, రూ.10 లక్షలతో కమ్యూనిటీ హాల్ ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన శంఖుస్థాపనల అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మారుమూల గ్రామాలు, పంచాయితీలు, తండాలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. ప్రజల ప్రతీ అవసరాన్ని తీర్చడమే ద్వేయంగా ముందుకెళ్తున్నామని, సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్క పేద ప్రజలకు అందించేలా చూస్తానని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ప్రజా ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేస్తుందని తెలిపారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఈ అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే వెంట అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ డి ఆర్ డి ఓ నరేష్ అడిషనల్ డి ఆర్ డి ఓ గోవిందరావు తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ఎంపీడీవో ఎల్ భాస్కర్ డిపిఎంలు నారాయణ సోమయ్య రవి, సీసీలు ఇంకే షావలి బాబా ఇమామ్ పలువురు ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎర్రబెల్లి దయాకర్ రావు

పర్వతగిరి ( మార్చ్ 23) సూర్య న్యూస్: పర్వతగిరి మండల కేంద్రంలో మాడుగుల యాకంతం , దోనికేన ఐలమ్మ ఇటీవల మరణించారు., వారి కుటుంబాల ఇంటికి వెళ్లి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు, మాజీ సర్పంచ్ మాలతి సోమేశ్వరరావు. మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు. చీదురు తిరుపతి. నాగుల బాబు. కరిమిళ్ళ దుర్గారావు . సోషల్ మీడియా మండల కన్వీనర్ బొట్ల భాస్కర్. బరిగల వెంకటేశ్వర్లు. పెండ్యాల మురళి. మాడుగుల అఖిల్. ఆడెపు శ్రీనివాస్. పెండ్యాల శ్రీధర్. కక్కర్ల సాయిలు. ,యూత్. సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదరణ గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షునిగా శంకర్ రావు



ములుగు రూరల్, మార్చ్ 23 ( మేజర్ న్యూస్ సూర్య) : ములుగు జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో ములుగు మండల ఆదరణ గ్రామీణ వైద్యుల సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఆదరణ గ్రామీణ వైద్యుల సంఘం నూతన కమిటీ అధ్యక్షుడిగా కె.శంకర్రావు, ప్రధాన కార్యదర్శిగా ఎం.కృష్ణ, కోశాధికారిగా ఎ.సదానందంను సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనటువంటి అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ఆదరణ గ్రామీణ వైద్యుల సంఘం బలపడడానికి మావంతు కృషి చేస్తామని, అదేవిధంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆర్ఎంపీల మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యలపై చర్చించి సంఘం బలపడడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఆర్ఎంపీలు డీపీ.జనార్ధన్, కె.రాజమౌళి, బి.రవీందర్, ఎండి.రహీముద్దీన్, ఇతర ఆర్ఎంపిలు పాల్గొన్నారు.

## పద్మశాలి సహకార పరపతి సంఘం అధ్యక్షుడిగా మోహన్ రావు



ములుగు రూరల్ , మార్చ్ 23 (మేజర్ న్యూస్ సూర్య) : ములుగు పద్మశాలి సహకార పరపతి సంఘం అధ్యక్షుడిగా సామల మోహన్ రావు ఎన్నికయ్యారు. పరపతి సంఘం 26వ వార్షికోత్సవ సర్వసభ్య సమావేశం లక్నవరంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సామల మోహన్ రావు మాట్లాడుతూ గత 26సంవత్సరాలుగా సహకార పరపతి సంఘం సభ్యుల సహకారంతో దిగ్విజయంగా నడుస్తోందని అన్నారు. నూతన కమిటీ ఎన్నికల అధికారులుగా మార్త రమేష్ బాబు, ఎన్.చంద్రమౌళి, సబ్బాని రవీందర్ వ్యవహరించగా అధ్యక్షుడిగా సామల మోహన్ రావు, కార్యదర్శిగా ఎన్.చంద్రమౌళి, కోశాధికారిగా ఆడెపు రాజు, ఉపాధ్యక్షులుగా పెండం బిక్షపతి, కోడూరు రవి, సహాయ కార్యదర్శిలుగా



చుంచు రమేష్, సబ్బాని రవీందర్, సహ కోశాధికారిగా కొండ యుగంధర్, డైరెక్టర్ గా ఇర్సవడ్ల రాజమౌళి, అంకం సాంబయ్య, ఇంజపూరి వెంకట్, మామిడాల కోటయ్య, బంక మార్కండేయ, గౌరవ సలహాదారులుగా కొండి సదానందం, చేరాల రాజలింగం, గుర్రపు శ్రీధర్, ఇంజపురి నరసింహారావు, ఆడిటర్లుగా మార్త రమేష్ బాబు, ఆముదాల భాస్కర్, గౌరవ అధ్యక్షులుగా, కందగట్ల సారయ్య,పరపతి సంఘం సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

## రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన

పర్వతగిరి (మార్చ్ 23 )సూర్య న్యూస్: తెలంగాణ రాష్ట్ర స్థాయి రైతు ఉత్పత్తిదారు సంఘాల మేళ, జి.ఎం. కన్వెన్షన్ హాల్, నక్కలపల్లి రోడ్, రంగసాయిపేట, వరంగల్ నందు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు పర్వతగిరి మండల వ్యవసాయ అధికారి సుశీల్ తెలిపారు.. ఇట్టి మూడు రోజుల కార్యక్రమంలో, రైతు ఉత్పత్తిదారు సంఘాల యొక్క ఉత్పత్తులకు సంబంధించిన ప్రదర్శన స్టాల్స్, వ్యవసాయం మరియు వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందిన, వివిధ ప్రభుత్వ రంగ సంస్థల, ప్రైవేట్ కంపెనీల యొక్క ఉత్పత్తులు మరియు వివిధ రకాల వ్యవసాయ అనుబంధ పరికరాలు పనిముట్లు యొక్క ప్రదర్శన స్టాల్స్ ప్రదర్శింపబోతున్నారు. రైతు ఉత్పత్తిదారు సంఘాల ఉద్దేశం, లక్ష్యాలు, విజయాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి పొందేటటువంటి వివిధ బ్యాంకు లింకేజీ పథకాలు వివిధ నిష్ణాతులైన శాస్త్రవేత్తల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం అందరూ రైతులకు అందించబడును.

కాబట్టి ఈ యొక్క సదవకాశాన్ని వినియోగించుకొనుటకు పర్వతగిరి మండలం నుండి అధిక సంఖ్యలో రైతులు పాల్గొనగలరని పత్రికా ముఖంగా మనవి చేశారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

**మనలో సోదర భావాన్ని పెంపొందించేందుకు**

**ఇఫ్తార్ విందు దోహదం చేస్తుంది**

**కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముస్లింలకు పెద్దపీట వేస్తుంది**

**దావత్ - ఏ - ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా పాల్గొన్న**

**ఎంపీ కావ్య, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,**

**కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



పర్వతగిరి (వర్ధన్నపేట) మార్చి 23 మేజర్ న్యూస్ సూర్య: మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ దావత్ – ఏ – ఇఫ్తార్ విందు కార్యక్రమం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. ఆదివారం వర్ధన్నపేట మండల పరిధిలోని ఉప్పరపల్లి క్రాస్ రోడ్ గల కళ్యాణలక్ష్మి గార్డెన్స్ నందు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన దావత్ – ఏ – ఇఫ్తార్ ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా వరంగల్ ఎంపీ కడియం కావ్య, టెస్కాబ్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి తో కలిసి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు.అనంతరం సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు.అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు




మాట్లాడుతూ రంజాన్ మాసం పవిత్రమైన మాసం అన్నారు. రంజాన్ మాసంలో కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేపడుతారని తెలిపారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. ఇఫ్తార్ విందుతో సోదరభావం పెంపొంది లౌకిక విలువలు కాపాడుతూ ప్రజల మధ్య ఐక్యత భావం పెంచుతుందంటారు. చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయమన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రంగాల్లోనూ తెలంగాణలో పురోగమించేలా, దేశంలోనే అగ్రరాజ్యంగా ఆవిర్భవించాలని కోరుతూ పవిత్ర రంజాన్ మాసంలో ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని ఆయన ముస్లిం సోదరులకు విజ్ఞప్తి చేశారు. రంజాన్ ఇఫ్తార్ విందుల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందని, వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో ప్రధాన మసీదుల్లో ఇఫ్తార్ వేడుకలకు నిధులను కేటాయించిందని తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ఎమ్మెల్యే నాగరాజు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, అడిషనల్ కలెక్టర్ సంధ్య రాణి, ఎమ్మార్వోలు, మున్సిపల్ కమిషనర్, అధికారులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు మహిళలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఇఫ్తార్ విందులో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు**

**ఎంపీ డా. కడియం కావ్య**

హనుమకొండ ,మార్చి 23, మేజర్ న్యూస్ సూర్య: పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఆదివారం హనుమకొండ జక్రియా ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలసి వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఇఫ్తార్ విందులలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఎర్రబెల్లి స్వర్ణ, రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ రియాజ్ పాషా, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి , రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ కూసుర్ పాషా, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, పీసీసీ మెంబర్స్ బత్తిని శ్రీనివాస్ రావు, ఈ వి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.



## పన్నులు చెల్లించండి

## నగర అభివృద్ధికి సహకరించండి

**బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే**



వరంగల్ టౌన్, మార్చి 23 ,మేజర్ న్యూస్ సూర్య: పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి సహక రించాలని జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే నగర ప్రజలను కోరారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ 2024–25 ఆర్థిక సంవత్సరపు పన్ను లు చెల్లించడానికి కేవలం 8 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని, నగరావాసుల సౌకర్యార్థం గ్రేటర్ వరంగల్ నగర పరిధి లో ఉన్న 10 ఈ–సేవా కేంద్రాలైన కాజీపేట సర్కిల్ కార్యాలయం,సుబేదారి వాటర్ ట్యాంక్, హన్మకొండనక్కలగుట్ట వాటర్ ట్యాంక్, హన్మకొండఅశోకా హోటల్ ఎదురుగా గల మీ సేవా కేంద్రం, హన్మకొండ నయీంనగర్ , హన్మకొండబల్దియా ప్రధాన కార్యాలయం, వరంగల్ పోచమ్మమైదాన్ ఈ సేవా, వరంగల్కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయం, వరంగల్హెడ్ పోస్టాఫీసు, వరంగల్కరీమాబాద్ ఈ సేవా కేంద్రం,వరంగల్ లతో పాటు మై జీ డబ్ల్యు ఏం సి యాప్ ద్వారా గాని ŧŧŧ.ఙŧŧŧ.ఙŧŧ.ఙŧ ద్వారా గాని ఖఖ కోడ్ ద్వారా గాని మీ సమీపం లో గల మీ సేవా కేంద్రాల్లో, వార్డ్ ఆఫీసర్లకు పన్నులు చెల్లించవచ్చని తెలిపారు. సుధీర్ఘ కాలం గా పన్నులు చెల్లించని వారికి ఇప్పటికే రెడ్ నోటీసు లు అందించి ఆస్తులను జప్తు చేస్తున్నామని, రెసిడెన్షియల్ , కమర్షియల్ పన్ను చెల్లింపు దారులు వెంటనే పన్నులు చెల్లించాలని, లేనిచో ఆస్తుల్ని సీజ్ చేస్తామని ఈ సందర్భం గా కమిషనర్ హెచ్చరించారు.

# ఆరు గ్యారంటీల అమలకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



**ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**తెలంగాణ వనరులను దోచుకున్న కెసిఆర్ కుటుంబం**

**ఢిల్లీలో ఉండాల్సిన మంత్రులు గల్లీలో ఉండి చౌకబారు విమర్శల**

**ఎలాంటి అవినీతికి తావు లేకుండా లబ్ధిదారులకే సంక్షేమ పథకాలు**

**నా ఎజెండా స్టేషన్ గన్ పూర్ నియోజకవర్గ అభివృద్ధి**

జఫర్ గడ్, మార్చి 23 మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీల అమలకు వార్షిక బడ్జెట్లో 56 వేల కోట్లు కేటాయించి ప్రత్యేక దృష్టి కేటాయించిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో డిఎస్ వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు ఆగకుండా ఎప్పటికప్పుడు నిధులు కేటాయిస్తూ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఆయన తెలిపారు. 66 మందికి 23 లక్షల విలువగల సిఎంఆర్ఎఫ్ చెక్కులను, 25 మంది లబ్ధిదారులకు 25 లక్షల రూపాయల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందించినట్లు తెలిపారు. గత పదిహేనులుగా టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి తన కుటుంబం కోసం తెలంగాణ వనరులను కొల్లగొట్టి ప్యాలెస్లు ఫామ్ అవదు కట్టుకొని 15 నెలల కాంగ్రెస్ ప్రభుత్వం చౌకబారు విమర్శలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. అదేవిధంగా గత 11 సంవత్సరాలుగా కేంద్రంలో బిజెపి అధికారంలో ఉండి తెలంగాణకు ఏం చేసిందో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రులుగా బండి సంజయ్, కిషన్ రెడ్డి ఉండి దేశ అభివృద్ధికి కావలసిన ప్రణాళికలు చేయాల్సింది పోయి గల్లీలో ఉంటూ చౌక వారి విమర్శలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ కు అదనంగా నిధులు యూనివర్సిటీలు కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తుంటే తెలంగాణ మంత్రులుగా ఉండి తెలంగాణ అభివృద్ధికి నిధులు తేలేని దద్దమ్మలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటని అన్నారు. అధికారం పోయిందని ఆకాశతో ఒకరు అధికారం కోసం మరొకరు పోటీపడి పసలేని విమర్శలు చేస్తున్నారని ఆయన అన్నారు. నియోజకవర్గంలో 800 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తే కండ్లకు కనిపించడం లేదా అని ఆయన ప్రశ్నించారు. ఎవరు ఎన్ని రకాలుగా విమర్శలు చేసిన తన ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, తాసిల్దార్ శంకరయ్య, ఉప తాసిల్ అనిల్ బాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు భూక్య సురేష్, ఇల్లందుల బాబు, మాజీ ఎంపీపీ మనోజ్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జారి రాజు, ఎంపీడీవో సుమన్, ఆర్ ఐ బలరామ స్వామి, దేవేందర్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు లబ్ధిదారులు మండల ప్రజలు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు పలువురి పరామర్శ



పర్వతగిరి (మార్చి 23) సూర్య న్యూస్: పర్వతగిరి మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన లింగంపల్లి చంద్రయ్య దశదిన కార్యక్రమానికి ములుగు అడిషనల్ కలెక్టర్ మట్టపల్లి సంపత్ రావు పిఎసిఎస్ చైర్మన్ మనోజ్ గౌడ్ హాజరై చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న మాధవరావు పెద్ద మాధవరావు కుమార్ రావు తదితరులు పాల్గొన్నారు.



## విద్యారంగ సమస్యలపై ఉద్యమించడమే

# భగత్ సింగ్ కు నివాళి

**ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాషబోయిన సంతోష్**

హనుమకొండ , మార్చి 23, మేజర్ న్యూస్ సూర్య: అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ఎస్టీ బాయ్స్ స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్ కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ 94వ వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి భాష బోయిన సంతోష్ హాజరై మాట్లాడుతూభగత్ సింగ్ స్ఫూర్తితోవిద్యారంగా సమస్యలపై ఉద్యమించడమే ఆయనకు ఘనమైన నివాళులర్పించడం అవుతుందని విద్యార్థుల్లోకానికి ఆయన పిలుపు నిచ్చారు. వారితోపాటు భగత్ సింగ్ చిత్రపటానికి హాస్టల్ వార్డెన్ కోమల్ రెడ్డి నివాళులు అర్పించారు . ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి భాష బోయిన సంతోష్ మాట్లాడుతూ భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యారంగా సమస్యలపై ఉద్యమించడమే ఆయనకు ఘనమైన నివాళులర్పించడం అవుతుందని అన్నారు విద్యార్థుల్లోకానికి ఆయన పిలుపునిచ్చారు. స్వాతంత్రోద్యమంలో పోరాడిన భగత్ సింగ్ భారత స్వాతంత్ర సమరయోధుడు మరియు ప్రఖ్యాత ఉద్యమకారుడు అని అన్నారు. 28 సెప్టెంబర్ 1907లో లాయర్ జిల్లా బంగా గ్రామంలో సర్దార్ కిషన్ సింగ్, విద్యావతి అనే దంపతులకు జన్మించా డన్నారు. భారత్లో బ్రిటిష్ పాలనను వ్యతిరేకిస్తూ విప్లవాత్మక ఉద్యమాలను చేపట్టిన కుటుంబంలో భగత్ సింగ్ జన్మించాడని, యుక్త వయసులోనే సామ్యవాదము నకు ఆకర్షితుడయ్యాడన్నారు. భగత్ సింగ్ తన మూడేళ్ల వయసులో తండ్రితో కలిసి పొలానికి వెళ్లడం జరిగిందని, అక్కడ భగత్ సింగ్ ఆడుకుంటూ చిన్న చిన్న గడ్డిపరకలు నాటేవాడని, దాన్ని చూసి తండ్రి ఎందుకు నాన్న గడ్డిపరకలు నాటుతున్నవని అడిగితే అప్పుడు భగత్ సింగ్ తుపాకులు నాటుతున్న, చెట్లు పెరిగి, తుపాకులు మొలుస్తాయి నాన్న అని సమాధానం చెప్పాడని తెలిపారు. భగత్ అంటే విప్లవం అని అర్థమని, విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చింది కూడా భగత్ సింగ్ అని చెప్పారు. భారత, బ్రిటన్ ఖైదీలకు సమాన హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ 64 రోజులు దీక్ష చేపట్టడం ద్వారా ప్రజల నుండి విపరీతమైన మద్దతును కూడ కట్టుకున్నాడని అన్నారు. స్వాతంత్ర సమరయోధుడు లాల లజపతిరాయ్ హత్య నేపథ్యంలో ఒక పోలీసు అధికారుల్ని చంపడం వలన భగత్ సింగ్ ను ఉరి శిక్ష విధించడం జరిగిందని, అయిన భగత్ సింగ్ భయపడకుండా ఉరుకోయను ముద్దాడుతూ 23 మార్చి 1931 లో మరణించడం జరిగిందన్నారు. భగత్ సింగ్ ఆశయాలను, ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు వినయ్, నక్కల హేమంత్, హాస్టల్ కమిటీ సభ్యులు రమేష్, రాహుల్, క్రాంతి, సురేష్, మహేష్, వంశీ లతో పాటు తదితరులు పాల్గొన్నారు



# ప్రతీ ఎకరాకు సాగు నీరు అందించడమే నా ఎజెండా

**లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం పనికిరాకుండా పోయింది**

**5వేల కోట్లతో పూర్తి అయ్యే దేవాదులకు 500కూడా ఇవ్వలేదు**

**ఇన్నేళ్లు గుర్తుకురాని దేవాదుల**

**పంపు హౌస్ ఇప్పుడు గుర్తుకు వచ్చిందా**

**మాజీ ఉపముఖ్య మంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



స్టేషన్ ఘనపూర్, మార్చి 23,మేజర్ న్యూస్(సూర్య): దేవాదులను పూర్తి చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందనిని యోజకవర్గం లోని ప్రతీ ఎకరాకు సాగు నీరు అందించడమే తన ఏకైక ఎజెండా అని మాజీ ఉపముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారంస్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని రైతు వేదికలో ఆర్డీవో డిఎస్ వెంకన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి,షాధిముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మండలానికి సంబందించిన 17మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 17లక్షల 01వేయి 972రూపాయల విలువగల చెక్కులను అలాగే 57మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 19లక్షల 08 వేయిల రూపాయల విలువగల చెక్కులను మొత్తం 74మంది లబ్ధిదారులకు 36లక్షల 09వేల 972 రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అనారోగ్యానికి గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆపన్న హస్తం అందిస్తుందని వెల్లడించారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా దరఖాస్తు చేసుకున్న



లబ్ధిదారులకు నేరుగా ఆర్థిక సహాయం చేరే విధంగా అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. నిన్న అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ వాస్తవానికి దగ్గరగా ఉందని తెలిపారు. 3లక్షల 04వేల కోట్ల బడ్జెట్ లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6గ్యారెంటీల అమలుకు 56వేల కోట్లను కేటాయిం చిందని తెలిపారు. రాష్ట్ర బడ్జెట్ లో సాగు నీటి రంగానికి పెద్ద పీట వేస్తూ 23 వేల కోట్ల నిధులు కటాయించిందని తెలిపారు. ఏడాది లోగ దేవాదుల పెండింగ్ పనులను పూర్తి చేసి నియోజకవర్గంలోని ప్రతీ గ్రామానికి, ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో3ఏళ్లలో లక్ష కోట్లు ఖర్చు చేసి కట్టిన కాళేశ్వరం కుంగిపోయి పనికిరాకుండా పోయిందని, 5వేల కోట్లతో పూర్తి అయ్యే దేవాదుల ప్రాజెక్టు కు కనీసం 500కోట్లు కూడా ఖర్చు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవాదుల కాలువలు పూడిక తో, చెట్లు పెరిగి అధ్వాన్నస్థితిలో ఉన్నా పట్టించుకోని వారు ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని దేవాదుల వద్దకు వెళ్తున్నారని ప్రశ్నించారు. దేవాదుల 3వ దశ పై ఏ అవగాహనతో మాట్లాడుతున్నారని, 3వ దశ టన్నెల్ పొడవు ఎంత? నీరు ఎక్కడికి వెళ్తుందో తెలియని వారు ఇప్పుడు దేవన్నపేట దేవాదుల పంపు హౌస్ వద్దకు వెళ్లి ధర్నాలు చేయడం సిగ్గు చేటన్నారు. గత 15ఏళ్ళు ఎమ్మెల్యే గా ఉండి ఏనాడూ కాలువల వెంట తిరగని వాడు, కాలువలలో తట్టెడు మట్టి తీయని వాడు ఈ రోజు దేవాదుల కాలువల గురించి మాట్లాడటానికి కొంచమైనా సిగ్గ ఉండాలన్నారు. ఇన్నేళ్లు గుర్తుకు రాని దేవాదుల పంపు హౌస్ ఈ రోజు గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు.గత బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి లక్షల కోట్లు దోచుకుని వారి ఖజానా నింపుకుని 100 ల ఎకరాల భూములను సంపాధించుకున్నారని దుయ్యబట్టారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆంధ్రకు కోట్ల నిధులు ఇస్తుందని తెలంగాణకు నిధులు ఇవ్వడం లేదని ఆరోపించారు. మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ పొద్దున లేస్తే ప్రెస్ మీట్లు తప్ప తెలంగాణకు నిధులు తీసుకురాలేదని విమర్శించారు వరంగల్ జిల్లా వరప్రదాయిని దేవాదుల ప్రాజెక్టు అని, దేవాదుల పెండింగ్ పనులను పూర్తి చేస్తే 6లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుందని వెల్లడించారు. దేవాదులను పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించాలనే సంకల్పం తో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో రైతుల పంటలను కాపాడే ప్రయత్నం చేస్తున్నాని అన్నారు. ఏడాదిలోగ నియోజకవర్గంలోని ప్రతీ ఎకరానికి గోదావరి జలాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఎవరెన్ని విమర్శలు చేసిన పట్టించుకోనని కేవలం నియోజకవర్గ అభివృద్ధి మాత్రమే తనకున్న ఏకైక లక్ష్యమని ఎమ్మెల్యే తెలియజేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆంధ్రకు కోట్ల నిధులు ఇస్తుందని తెలంగాణకు నిధులు ఇవ్వడం లేదని ఆరోపించారు. మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ పొద్దున లేస్తే ప్రెస్ మీట్లు తప్ప తెలంగాణకు నిధులు తీసుకురాలేదని విమర్శించారు ఈ కార్యక్రమంలోమార్కెట్ చైర్పర్సన్ జూలు కుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి,తహసిల్దార్ వెంకటేశ్వర్లు,ఎంపీడీవో విజయశ్రీ, బ్లాక్ కాంగ్రెస్ ఇంచార్జ్ నాగరబోయిన శ్రీరాములు, మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ మాచర్ల కుమార స్వామి, జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య,కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు సింగపురం వెంకటయ్య, మాజీ సర్పంచ్ పోగుల సారంగపాని,మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ఇనుగాల వెంకటేశ్వర రెడ్డి,జిల్లా నాయకులు బెలిదె వెంకన్న,నీల గట్టయ్య,మండల నాయకులు ఫాతి కుమార్,గాదె సుధాకర్,బాస్కుల సమ్మయ్య, సొదరపల్లిసంపత్ రాజ్,ఆర్ఐలు సతీష్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో నలుగురు అరెస్టు రిమాండ్

**చిట్యాల సిఐ మల్లేష్**

టేకుమట్ల మార్చి 23 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి బుర్నపల్లి గ్రామానికి చెందిన కొండ మొగిలి ఇంట్లో గత నెలలో జరిగిన దొంగతనం కేసులో నలుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు చిట్యాల సిఐ మల్లేష్ ఆదివారం తెలిపారు. చిట్యాల సిఐ మల్లేష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బుర్నపల్లి గ్రామానికి చెందిన కొండ మొగిలి ఇంట్లో గత నెల 13వ తేదీన ఇంట్లో సుమారు ఏడు తులాల బంగారం, మూడు లక్షల 50 వేల రూపాయల నగదును బీరువా తాళాలు పగలగొట్టి దొంగ తనం జరిగిందని, ప్రతి విషయమై టేకుమట్ల పోలీస్ స్టేషన్లో కొండా మొగిలి ఫిర్యాదు చేశాడని, అప్పటినుండి చిట్యాల సిఐ మల్లేష్ ఆధ్వర్యంలో పోలీసులు మూడు బృందాలుగా ఏర్పడి ముమ్మరంగా దర్యాప్తును కొనసాగించారని, దర్యాప్తులో భాగంగా టేకుమట్ల ఎస్సై దాసరి సుధాకర్ తనిఖీలు నిర్వహిస్తుండగా ఆసిరెడ్డిపల్లి శివారు తిరుమల పెట్రోల్ పంపు వద్ద నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా తారసపడ్డారని, అనుమానాస్పద వ్యక్తులు టేకుమట్ల ఎస్ ఐ దాసరి సుధాకర్ చూసి పరిగెత్తారని, పరిగెత్తిన వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా బోర్నపల్లిలో జరిగిన చోరీకి సంబంధించిన వ్యక్తులుగా గుర్తించారని, ఈ యొక్క దొంగతనం కేసులో జె పవన్, సూర అరవింద్, ఇనగంటి లోకేష్, తాండ్ర గోవర్ధన్లు అదుపులోని తీసుకొని విచారించినట్లు సిఐ మల్లేష్ తెలిపారు. దొంగతనంలో పాల్గొన్న వ్యక్తులు గత కొన్ని రోజులుగా జలసాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్నారని పోలీసులు వెల్లడించారు. ఈ సందర్భంగా సిఐ మల్లేష్ మాట్లాడుతూ పవన్, అరవింద్, లోకేష్, గోవర్ధన్ స్నేహితులు అని జలసాలకు అలవాటు పడి డబ్బు విచ్చలవిడిగా ఖర్చు పెడుతూ, గ్రామంలో అప్పులు చేస్తూ ఉండేవారని, డబ్బు సులభంగా సంపాదించాలనే ఉద్దేశంతో గత నెల 13వ తేదీన వెల్లంపల్లి, ఏం పేడు, బోర్నపల్లి గ్రామాల్లో తిరుగుతూ ఇంటికి తాళం వేసి, సెక్టర్ క్లోజ్ చేసిన కొండ మొగిలి కి సంబంధించిన ఇల్లు వారి కంటపడిందని అదే అదునుగా భావించిన ఆ నలుగురు వ్యక్తులు ఆ ఇంట్లో దొంగతనం చేయడం. దొంగిలించిన సొమ్మును కొంత భాగం అమ్ముకోవడానికి పరకాలకు వెళుతుండగా టేకుమట్ల పోలీసులకు పట్టుబడినారు. దొంగిలించిన బంగారం లో ఐదు తులాల బంగారం, రెండు






తులాల బంగారం ముత్తూట్ ఫైనాన్సో తాకట్టు పెట్టిన రసీదును , 90 వేల రూపాయల నగదు, నాలుగు మొబైల్ ఫోన్లు, ఒక టీవీఎస్ బైక్, స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్ కు పంపినట్లు సిఐ మల్లేష్ తెలిపారు. నిందితులందరూ పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం, కాల్వ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన వారు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టేకుమట్ల ఎస్ ఐ దాసరి సుధాకర్, హెడ్ కానిస్టేబుల్ తుల రమేష్, పోలీస్ కానిస్టేబుల్ మహేందర్, రంజిత్, ప్రశాంత్, వెంకటేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# యువకులు ఉద్యమాల్లో ముందుండాలి

## సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్

## భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా

## భూపాలపల్లి లో కాగడాల ప్రదర్శన

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 23 మేజర్ న్యూస్:యువకులు ఉద్యమాల్లో ముందుండాలని సిపిఐ పట్టణ కార్యదర్శి₹సోతుకు.ప్రవీణ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలో సిపిఐ,ఏఐఎస్ఎఫ్ ,ఏఐవైఎఫ్ ఆధ్వ ర్యంలో ఆదివారం రాత్రి షాహిద్ భగత్ సింగ్ 94వ వర్ధంతిని సందర్భంగా భూపాలపల్లి లో కాగడల ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి . ప్రవీణ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్,ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి వేముల శ్రీకాంత్ లు మాట్లాడుతూ యువకులు ఉద్యమాల్లో ముందుండాలని భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని కోరారు. దేశ స్వాతంత్రం కోసం తన చిన్న వయసులోనే ఉరికొయ్యాలని ముద్దాడి వీరమరణం పొందిన భగత్ సింగ్ వర్ధంతి జయంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని కోరారు. బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించిన భగత్ సింగ్ కు భారతరత్న అవార్డు ఇవ్వాలని కోరారు. వేలాదిమంది విద్యార్థులను యువకులను దేశ స్వాతంత్రం కోసం చైతన్యపరిచి పేలని బాంబు బ్రిటిష్ పార్లమెంట్ వేసి ఇంకిలాబ్ జిందాబాద్ అంటూ నినాదలు చేసి పోలీసులకు లొంగిపోయి ఉరిశిక్ష గావించబడతాడని అన్నారు. ఉరికొయ్యాలని ముద్దాడుతూ తన స్నేహితులతో భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవులు ముగ్గురు వీరమరణం పొందారని అన్నారు. దేశంలో కొన్ని ప్రతిపక్ష పార్టీలు భగత్ సింగ్ వారసులమంటూ ఫోటోలు పెట్టుకొని తిరుగుతూ అధికారంలోకి వచ్చాక భగత్ సింగ్ ను మర్చిపోయారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ట్యాంక్ బండ్ వద్ద భగత్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు.. ఈ కాగడాల ప్రదర్శన కార్యక్రమంలో నాయకులు కృతారాజ్ సతీష్,శ్రీనివాస్, డోర్నలా తిరుపతి,అజయ్, రాజేశ్వర, సింహాద్రి, గోలి లావణ్య వనిత చందన, వెంకటేష్, చారి రవి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు



## వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ, మార్చి 23 ,మేజర్ న్యూస్ సూర్య: పవిత్ర రంజాన్ మాసాంతం ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత,మత సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని జక్రియా ఫంక్షన్ హాల్ లో వరంగల్ పశ్చిమ నియోజవర్గ ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే నాయిని పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విరమింపజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని,మనషులంతా సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులందరం కలిసి ముస్లిం సోదరులకు కబరస్థాన్ కోసం 3






ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయించామని తెలిపారు.ఈ మేరకు సంబధిత పత్రాలను ముస్లిం మత పెద్దలకు అందించారు. నియోజకర్గంలో దాదాపు 19 ఏళ్లుగా ప్రతియేటా రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందు చేస్తున్నానని, అల్లా ఆశీస్సులతో మీ ముందు ఎమ్మెల్యేగా నిలిచానని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ముస్లింల అభ్యున్నతి కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. రాజకీయంగా ముస్లింలకు ప్రత్యేక అవకాశాలను కల్పించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపీ కడియం కావ్య, రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ రియాజ్ పాషా, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి , రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ కూసుర్ పాషా, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, పీసీసీ మెంబర్స్ బత్తిని శ్రీనివాస్ రావు, ఈ వి శ్రీనివాస్ రావు ,జిల్లా మైనారిటీ అధ్యక్షులు అజీజ్ ఉల్లా బేగ్ , ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వన్ నేషన్ వన్ ఎలక్షన్ బీజేపీ దృష్టి కోణం

## బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి

## శోభనబోయిన శివరాజ్ యాదవ్



స్టేషన్ ఘనపూర్, మార్చి23,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు సట్ల వెంకటరమణ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి వన్ నేషన్ వన్ ఎలక్షన్ బీజేపీ దృష్టి కోణం అనే కార్యాచరణ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి శోభనబోయిన శివరాజ్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ భారత ప్రజల అభ్యున్నతి కోసం దేశం యొక్క ముందు తరాల మనుగడ కోసం ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్నటువంటి కీలకమైన నిర్ణయాలు ప్రజలకు శాశ్వత మేలు చేకూరుస్తుందన్నారు సీఏఎ 2019లో ఆమోదించబడిన పౌరసత్వ సవరణ చట్టం పౌరసత్వాన్ని మంజూరు చేసే భారతదేశ విధానంలో గణనీయమైన మార్పును ప్రవేశపెట్టిందన్నారు. పొరుగు దేశాల నుండి నిర్దిష్ట మత వర్గాలకు పౌరసత్వానికి మార్గాన్ని అందించడం ద్వారా, ఇది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 44- యూనిఫాం సివిల్ కోడ్ ( యుసీసీ) కోసం దాని అనుసంధానంతో సహా రాజ్యాంగ సూత్రాల చుట్టూ చర్చలకు దారితీసిందన్నారు. అదే విధంగా నేడు వన్ నేషన్ వన్ ఎలక్షన్ బీజేపీ దృష్టి కోణం అనే అంశంతో దేశ ప్రజలకు ఒక ఆలోచన కల్పించాలి అని ముందుకు రావడం జరిగిందని పేర్కొన్నారు.తరచూ జరిగే ఎన్నికలు ప్రభుత్వ , రాజకీయ పార్టీలపై ఆర్థిక భారం పెంచుతాయని ఒకే సమయంలో ఎన్నికలు నిర్వహించడం ద్వారా ఈ ఖర్చులను తగ్గించవచ్చని చెప్పారు. తరచూ జరిగే ఎన్నికలు ప్రజలలో ఎన్నికలపై ఆసక్తి తగ్గించవచ్చు ఒకే సమయంలో ఎన్నికలు నిర్వహించడం ద్వారా ప్రజల భాగస్వామ్యం అలాగే ఆసక్తి పెరుగుతుందని ప్రధాని నరేంద్ర మోడీ ఈ మార్పును అన్వేషించే ప్రయత్నాన్ని ప్రారంభించారని తెలిపారు. ఇది మరింత సమర్థవంతమైన, పారదర్శక ప్రజాస్వామ్యాన్ని సృష్టిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంటు కో కన్వీనర్ ఇనుగాల యుగంధర్ రెడ్డి,వన్ నేషన్ వన్ ఎలక్షన్ ప్రోగ్రాం మండల కన్వీనర్ కత్తుల రాజు యాదవ్ , కో కన్వీనర్ వైట్ల రమేష్ , ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రడపాక ప్రదీప్ , మండల ప్రధాన కార్యదర్శి బూర్ల విష్ణుమూర్తి, జిల్లా కార్యవర్గ సభ్యులు కందిమల్ల కృష్ణమూర్తి, మండల యువ మోర్చా అధ్యక్షుడు మంద రాజేష్ రెడ్డి, నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ తౌటిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు దీగోజు వెంకటయ్య, సాకి సంపత్ , చుంచు అశోక్ , వైట్ల యాకయ్య, బుంగ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో నిరుద్యోగ నిర్మూలన కోసం కృషి చేస్తా

### ప్రభుత్వేతర సంస్థల సహకారంతో

### యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తా

### నాయిని విశాల్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో

### నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ఎమ్మెల్యే నాయిని

ప్రముఖ దిగ్గజ సంస్థ ఫాక్స్ కాన్ సంస్థ నేతృత్వంలో నిరుద్యోగ యువత నుంచి దరఖాస్తుల స్వీకరణహనుమకొండ ,మార్చి 23 ,మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లాలో నిరుద్యోగ యువతి,యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తానని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు..ఆదివారం హనుమకొండ వాగ్దేవి కాలేజ్ ఆవరణలో నాయిని విశాల్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రముఖ దిగ్గజ సంస్థ ఫాక్సికాన్ నేతృత్వంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నాయిని పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ మహిళలకు ప్రజా ప్రభుత్వంలో పెద్దపీట వేయడం జరిగిందని,ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీ చేస్తుందన్నారు. కొత్త ఉద్యోగాల





కల్పనకు ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తుందని వెల్లడించారు.ప్రభుత్వేతర ఉద్యోగాల భర్తీకి స్థానిక యువతకు ఉద్యోగ కల్పన అవకాశాలు కల్పించేందుకు విశాల్ రెడ్డి ట్రస్ట్ ద్వారా నాన్ ఐటీ ఉద్యోగాల భర్తీకి హైదరాబాద్ లోని ప్రముఖ మ్యానుఫ్యాక్చర్ సంస్థతో మొదలు మహిళా నిరుద్యోగ యువతులకు ఉపాధి కల్పన లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. రానున్న రోజుల్లో ఐటీ, ఫార్మా, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఉపాధి అవకాశాల కల్పనపై దృష్టి సారించి ప్రముఖ కంపెనీలతో జాబ్ మేళలను ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. హనుమకొండలోని యువతులకు మొదటగా ఈ కార్యక్రమం నిర్వహించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించిన డాక్టర్ నాయిని గోదారెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి లను మరియు బృందాన్ని ఎమ్మెల్యే నాయిని అభినందించారు.వరంగల్ పరిసర ప్రాంతాల యువతులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం ముందుకు వచ్చిన ఫ్యాక్సికాన్ సంస్థ ప్రతినిధి బృందాన్ని ప్రత్యేకంగా హనుమకొండ,వరంగల్ జిల్లా నిరుద్యోగుల తరపున శుభాకాంక్షలు తెలిపారు. జాబ్ మేళా ద్వారా ఉద్యోగ కల్పనలు జరగాలని ఎమ్మెల్యే నాయిని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఫాక్స్కాన్ సంస్థ ప్రతినిధి ఆనందం కుమార్,పరమేష్, పార్వతి, వాగ్దేవి కాలేజ్ అధినేత దేవేందర్ రెడ్డి మరియు యువతులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది

### మతసామరస్యానికి ప్రతీక రంజాన్

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కలెక్టర్ రాహుల్ శర్మ

### జిల్లా కేంద్రంలో రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 23 మేజర్ న్యూస్:మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందనిమతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.ఆదివారం భూపాలపల్లిభారత్ ఫంక్షన్ హాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అధికారికంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు లూపాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ముస్లింలు రంజాన్ మాసాన్ని భక్తిశ్రద్ధలతో కఠోర ఉపవాసాలతో నిర్వహిస్తారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఆచరించే ఉపవాస దీక్షలు ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు లాంటి కార్యక్రమాలు ప్రజల్లో సోదర భావాన్ని పెంపొందిస్తాయని ఈ సందర్భంగా రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాల సారాంశం ప్రజలందరూ సోదర భావంతో



జీవించాలని అన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విరమింపజేశారు ఈ కార్యక్రమంలో ముస్లింలు మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





## అందుబాటులో లేని మున్సిపల్ కమిషనర్

### ఇబ్బందులు పడుతున్న మున్సిపాలిటి ప్రజలు

### శివునిపల్లి గ్రామ మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండి దస్తగిరి



స్టేషన్ ఘనపూర్, మార్చి 23,మేజర్ న్యూస్(సూర్య): స్టేషన్ ఘనపూర్ మున్సి పాలిటీ కావడం వల్ల దాని పరిధిలోని శివునిపల్లి,స్టేషన్ ఘనపూర్, చాగల్లు గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాని మున్సి పల్ కమిషనర్ ప్రజల కు అందుబాటులో ఉండక పోవడంతో తీవ్ర ఇబ్బందు లు పడుతున్నారని శివునిపల్లి గ్రామ మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండి దస్తగిరి అన్నారు.ప్రజలు ఏదైనా పనిమీద మున్సిపల్ ఆఫీసుకు వెళ్తే కమిషనర్ అందుబాటులో ఉండడం లేదని అన్నారు. మున్సిపల్ ఆఫీసులో సిబ్బందిని అడిగితే కమిషనర్ ఎప్పుడు వచ్చేది మాకు తెలియదు అని సమాధానం చెబుతున్నారని పేర్కొన్నారు. ఇంచార్జ్ కమిషనర్ కాబట్టి కమిషనర్ వారంలో కనీసం మూడు రోజులు ఘనపూర్ మున్సిపాలిటీ ఆఫీసులో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటే ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది. ఆ మూడు రోజులు ముందుగా ప్రజలకు తెలియజేస్తే బాగుంటుందని అన్నారు.మున్సిపల్ ఆఫీసులో ఆన్ లైన్ సేవలు నడవక పోవడంతో ప్లాట్లు,ఇండ్ల రిజిస్ట్రేషన్ తోపాటు వివిధ పనులు నిలిచిపోయాయని అలాగే బర్త్,డెత్ సర్టిఫికెట్ల రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కావున మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ గొడిశాల రవీందర్ ను వివరణ కోరగా తాను కాజీపేట డిప్యూటీ మున్సిపల్ పరిధిలో ఈ నెల 31 లోపు పన్నులు పూర్తి స్థాయిలో వసూలు చేసే కార్యక్రమంలో ఉన్నానని అన్నారు. ఏప్రిల్ 1 నుంచి స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ కార్యాలయంలో వారానికి మూడు రోజులు ప్రజలకు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటు వారి సమస్యలు పరిష్కరిస్తానని వివరణ ఇచ్చారు.

## ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరానికి విశేష స్పందన

**ప్రగతి సేవా సమితి ప్రోగ్రాం ఆఫీసర్ గద్దల రామ్మూర్తి**





దంతాలపల్లి మార్చి22(సూర్య న్యూస్) ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో, శంకర కంటి ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి ఆపరేషన్ శిబిరానికి విశేష స్పందన లభించిందని ప్రగతి సేవా సమితి ప్రోగ్రాం ఆఫీసర్ గద్దల రామ్మూర్తి తెలిపారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రాథమిక పాఠశాల అవరణలో శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అందత్వ నివారణ సంస్థ, ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రగతి సేవా సమితి ప్రోగ్రాం ఆఫీసర్ గద్దల రామ్మూర్తి,మహబూబాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ ఐనాల పరశు రాములు, తొర్రూరు క్లస్టర్ కో ఆర్డినేటర్ చెడుపాక వెంకన్న, శంకర కంటి ఆసుపత్రి క్యాంప్ ఇంచార్జీ శివ రంగా లు పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి క్యాంప్ ను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ ఆదేశానుసారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో నెలకు నాలుగు ఉచిత కంటి ఆపరేషన్ శిబిరాలు నిర్వహిస్తున్నామని , వీటితోపాటు కుటుంబాల సర్వే ద్వార వివిధ రకాల రోగులను గుర్తించి మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కోసం వృత్తి నైపుణ్య శిక్షణనిస్తూ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. శిబిరంలో 110 మందిని పరీక్షించగా 35 మంది ఆపరేషన్ కు ఎంపిక జరిగిందినదని వారిని హైద్రాబాద్ శంకర కంటి ఆసుపత్రి కి ఆపరేషన్ కోసం పంపామని తెలిపారు. ఈకార్యక్రమంలో శంకర కంటి ఆసుపత్రి వైద్యులు శ్రీవర్ష, ప్రగతి సేవా సమితి నర్సింహులపేట మండల కో ఆర్డినేటర్ దుడ్డేల సుష్మిత, దంతాలపల్లి మండల ఇంచార్జీ నెమ్మతి వెంకన్న, సిబ్బంది నెమ్మతి ఉమేష్,సోమశేఖర్, శ్యామల, శంకర కంటి ఆసుపత్రి సిబ్బంది జెరూష్, అంకితరెడ్డి, హరిప్రిత్ కౌర్, మన్పిత్ కౌర్, మండల నలుమూలల నుండి కంటి రోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తాగు నీటి కోసం అవస్థలు పడుతున్న కాలనీవాసులు



మరిపెడ,మార్చి 23,మేజర్ న్యూస్(సూర్య):మూడు నెలలుగా అరకొరగా జరుగుతున్న తాగునీటి సరఫరాతో కాలనీవాసులు అవస్థలు పడుతున్నారు. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గుండెపుడి గ్రామం లోని బర్ల పెంట బజార్ కాలనీ వాసులు నీటి సమస్యతో కొనసాగుతున్నారు. కాలనీలో నీటి సమస్య తీవ్రంగా ఉందని స్థానిక వాటర్ మెన్లకు తెలియజేసిన చర్యలు తీసుకోకపోవడం పై కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అటు వాడుకునే నీళ్లు ఇటు తాగే నీళ్లు ట్యాంకర్లతోని తెప్పించుకొని వాడుకొనే పరిస్థితి ఏర్పడిందని ఇంకా వేసవికాలం ప్రారంభం కాకముందే తమకు నీటి కష్టాలు మొదలయ్యాయి అని కాలనీవాసులు గగ్గోలు పెడుతున్నారు. మూడు నెలల నుంచి బోరింగ్ చేతి పంపుతో నీళ్లు తెచ్చుకుని వాడుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మాకు నీటి సరఫరా చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# బెట్టింగ్ భూతానికి బలికావొద్దు

**-ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్స్ మానుకోండి**

**- క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్ చేయడం చట్టరీత్యా నేరం**

**- బెట్టింగ్ కు పాల్పడితే చట్టపరమైన చర్యలు**

**- జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సూర్య):ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్స్ వేసి డబ్బులు నష్టపోయి జీవితాలను నాశనం చేసుకోవద్దని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐ పి ఎస్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బెట్టింగ్స్ ద్వారా కోలుకోలేని విధంగా ఆర్థిక నష్టం జరిగితే చివరకు ఆత్మహత్య చేసుకుంటే కుటుంబాలు రోడ్డున పడతాయని జాగ్రత్తగా ఉండాలన్నారు. ఐసీసీ నిర్వహించే మ్యాచులు క్రికెట్ ఆట అయితే ఈ ఐపీఎల్ అనేది తిమింగలాలు నిర్వహించే ఒక ఫక్తు వ్యాపారం మన్నారు. చిన్న చిన్న చేపలలాంటి నిరుపేదలను అమాంతం మింగేస్తాయఅన్నారు.

**పెద్దలకు సూచన**

ఈ మ్యాచులు ప్రారంభం అయ్యాక మీ పిల్లల ప్రవర్తనలో ఏదైనా మార్పులు కనబడితే వెంటనే తగిన చర్యలు తీసుకోవలన్నారు. లేదంటే డబ్బులు, ప్రాణాలు రెండు పోయే అవకాశం ఉందన్నారు.

మీ కష్టార్జితాన్ని, కన్న బిడ్డలను ఈ దోపిడీ దొంగల బారిన పడనివ్వకండని సూచించారు. ఐపి ఏల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్ చేయడం చట్టరీత్యా నేరం, ఎవరైనా క్రికెట్ మ్యాచ్ లకు బెట్టింగ్ కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయన్నారు ఎవరైనా ఐపీఏ ల్ క్రికెట్ మ్యాచ్ లకు బెట్టింగ్ కు పాల్పడితే పోలీస్ వారికీ సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

# నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి

**-మారనున్న మానుకోట రూపురేఖలు**

**-నియోజకవర్గ అభివృద్ధికై 500కోట్లకు పైగా ప్రతిపాదనలు**

**-అసెంబ్లీ వేదికగా నియోజకవర్గ సమస్యలను ఏకరువు పెట్టిన ఎమ్మెల్యే**

**-సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి**

**-పనిలో శ్రీమంతుడు ఎమ్మెల్యే మురళీ నాయక్**

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, రాష్ట్ర బీసీ నేత శంతన్ రామరాజు**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 23, మేజర్ న్యూస్ (సూర్య):నియోజకవర్గ అభివృద్ధి కి అహర్నిశలు కృషి ఎమ్మెల్యే మురళి నాయక్ చేస్తున్నారనిరానున్న రోజుల్లో మానుకోట రూపురేఖలు మారనున్నాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, రాష్ట్ర బీసీ నేత శంతన్ రామరాజు అన్నారు. అసెంబ్లీలో మహబూబాబాద్ నియోజకవర్గ సమస్యలపై ఏకరువు పెట్టి అభివృద్ధి కోసం 500 కోట్లకు పైగా ప్రతిపాదనలు పంపిన ఎమ్మెల్యే మురళీ నాయక్ ను ఆదివారం క్యాంపు కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భం గా శంతన్ రామరాజు మాట్లాడుతూ మహబూబాబాద్ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మురళీ నాయక్ అహర్నిశలు కృషిచేస్తున్నారన్నాడు. ట్రాఫిక్ సమస్యలతో పాటు రోజురోజుకూ విస్తరిస్తున్న మానుకోటకు ఓఆరార్ నిర్మాణం కోసం 130కోట్లు, అండర్ డ్రైనేజీ నిర్మాణం కోసం 280కోట్ల నిధుల ప్రతిపాదనలు పంపారని ఆనందం వ్యక్తంచేశారు. అదేవిధంగా మానుకోటను విద్యాహబ్ గా మార్చే ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాడని అన్నాడు. ఇందుకై 200కోట్ల ప్రతిపాదనలు పంపినట్టు తెలిపాడన్నారు. మండల, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు డ్రైనేజీ లాంటి మౌలికసదుపాయాల కల్పనకు త్వరలో శ్రీకారం చుట్టనున్నారని అన్నారు. ఇటీవలి తుఫానుకు దెబ్బతిన్న చెరువులు, కుంటలు పునర్నిర్మాణంతో పాటు పర్యాటక ప్రాంతమైన భీమునిపాదం రోడ్డు నిర్మాణం కోసం ఎమ్మెల్యే సంబంధిత మంత్రులు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారని అన్నాడు. స్వతహాగా డాక్టర్ అయిన ఎమ్మెల్యే మహబూబాబాద్ వైద్య కళాశాల నిర్మాణం త్వరితగతిన పూర్తయ్యేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారన్నాడు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులకు సూచిస్తూ నిరంతరం పర్యవేక్షిస్తున్నాడని అన్నాడు. ఎమ్మెల్యే మురళీ నాయక్ ప్రజలు సృష్టించుకున్న ప్రజానాయకుడని.. అందుకనుగుణంగా బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం విరామమేరుగకుండా పనిచేస్తున్నాడని కితాబిచ్చారు.

ఎక్కడ ఉన్నా మానుకోట అభివృద్ధి గురించే పరితపించే ఎమ్మెల్యే మురళీ నాయక్ పనిలో శ్రీమంతుడని క్షణం తీరిక లేకుండా అందరికీ అందుబాటులో ఉంటూ నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నాడని కొనియాడారు. జిల్లా అధ్యక్షులు జిన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి, ఎమ్మెల్యే మురళీ నాయక్ లు మానుకోటకు రెండు కళ్ళలాంటి వారని అన్నారు. ప్రభుత్వ పథకాలను గొప్పదనాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన భాద్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉందన్నారు. తద్వారా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలన్నాడు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా ఐకమత్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమం లో బంజెర వెంకట్ రెడ్డి, అజయ్, బోయిని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ కుంజ రాము 20 వ వర్ధంతి ని జయప్రదం చేయండి.

కొత్తగూడ మార్చి 23 (మేజర్ న్యూస్ (సూర్య)ఆదివాసి ముద్దుబిడ్డ ప్రజా యుద్ధ వీరుడు ఆదివాసి లిబరేషన్ టైగర్స్ వ్యవస్థాపక కార్యదర్శి కామ్రేడ్ కుంజ రాము 20వ వర్ధంతిని జయప్రదం చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ పిలుపు నీచ్చారు. ఆదివారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో కామ్రేడ్ కుంజ రాము వర్ధంతి సభ ల పోస్టర్స్ ని ఆయా సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ మాట్లాడుతూ ఈనెల 27న మోకాళ్లపల్లి లో జరుగు,కామ్రేడ్ కుంజ రాము 20వ వర్ధంతి సభకు ఆదివాసి సమాజం అంత కూడా కదంతొక్కి సభకు రావాలని కోరారు. ఈ కార్యక్రమం లో తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి భూర్కయాదగిరి, తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల రాము, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు సువర్ణపాక వెంకటరత్నం, కుంజ పాపయ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, దొర పటేల్ల సంఘం గంగారం మండల అధ్యక్షులు ,కార్యవర్గ సభ్యులు కుంజ కిరణ్ , మండల గౌరవ అధ్యక్షులు ఈర్ప రవికుమార్ పాల్గొన్నారు.



## హనుమాన్ నగర్ లో ఘనంగా మహనీయుల వర్ధంతి



హసన్పర్తి, మార్చి23, మేజర్ న్యూస్ (సూర్య).గ్రేటర్ వరంగల్ 5 వ డివిజన్ హానుమాన్ నగర్ ఫేజ్ 1 కాలనీలో ఆదివారం భారత మాత ముద్దు బిడ్డలు సుఖుదేవ్, గురు దేవ్, భగత్ సింగ్,ల వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..దేశ స్వాతంత్ర్యం కోసం అలుపెరుగని పోరాటం చేసి అమరులైన సుఖ్ దేవ్, రాజ్ గురు, భగత్ సింగ్ ల బలి దానలను స్మరించుకుంటు వారి పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని, వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం పునరంకితం కావాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మొట్ల శ్రీనివాస్, కుమార్ రెడ్డి, సిరిమల్లె ప్రవీణ్, మాధరపు ఉదయ్ కిరణ్, చిర్ర శ్రవణ్, రాజ్ కుమార్, వెంకటేష్,రవికిరణ్, ఉపేందర్, తదితరులు పాల్గోన్నారు.

## యూత్ సభ్యులను అభినందించిన తక్కెళ్ళపల్లి రవీందర్



తరిగొప్పుల మార్చి 23 మేజర్ న్యూస్ (సూర్య) రెయిన్బో యూత్ సభ్యులు చేస్తున్న సేవలు ఎప్పటికీ ఇలాగే కొనసాగాలని వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు తక్కల్లపల్లి రవీందర్ అన్నారు ఆదివారం రోజున జనగాం మరియు సిద్దిపేట జిల్లా వివేకానంద టీచర్స్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన 14వ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు తక్కల్లపల్లి రవీందర్ హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ తరిగొప్పుల మండలంలోని అక్క రాజు పల్లి లో ఏర్పాటైన రెయిన్బో యూత్ సభ్యులు చేస్తున్న సేవలు ఇలాగే కొనసాగాలని యూత్ సభ్యులను అభినందించి వారికి మెమెంటోను అందజేశారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు భోగం అనూప్ మాజీ అధ్యక్షులు అంకం రాజు సభ్యులు మంచిల హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.్న సేవలు ఇలాగే కొనసాగాలని యూత్ సభ్యులను అభినందించి వారికి మెమెంటోను అందజేశారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు భోగం అనూప్ మాజీ అధ్యక్షులు అంకం రాజు సభ్యులు మంచిల హరిప్రసాద్ పాల్గొన్నారు.

## యాదవ సంఘం హక్కుల పోరాట సమితి గ్రామ కమిటీల ఎన్నిక



తరిగొప్పుల, మార్చి23మేజర్ న్యూస్ (సూర్య) యాదవ సంఘం హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు సుంకరి రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం అబ్దుల్ నాగారం గ్రామంలో అధ్యక్ష , ఉపాధ్యక్షులని ఎన్నుకున్నారు.ఈ కమిటీల ఎన్నికకు ముఖ్యఅతిథిగా మండల అధ్యక్షుడు సుంకర్ రవీందర్ యాదవ్ పాల్గొన్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడి గా కుంభం రమేష్ , ఉపాధ్యక్షుడి గా నరాల కుమార్ , జనరల్ సెక్రెటరిగా కాసాని గాలయ్య ని , ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ యాదవ సంఘం హక్కుల పోరాటల కోసం కృషి చేస్తామన్నారు.తమ పై నమ్మకం తో బాధ్యతలు అప్పగించిన జిల్లా కమిటీ, మండల కమిటీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల్ గ్రామ శాఖ అధ్యక్షులు జల్తార్ మహేందర్, ఉప అధ్యక్షులు గొలుసుల శ్రీధర్ సభ్యులు మేకల రాజు, బుట్టి శ్రీశైలం, కాటం నరేష్, కాటం మల్లేష్, నారంగెల చంద్రం, కనకరాజు, అపరాపరాజు, కనకయ్య, సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు

### భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి
### ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు
### గోనె యువరాజు, హన్మకొండ శ్రీధర్



నర్సంపేట మార్చి 23,మేజర్ న్యూస్ (సూర్య):కాలోజీ కళాక్షేత్రంలో 1970 నుండి 2025 సంవత్సరంలో ఎస్ఎఫ్ఐ లో పనిచేసిన పూర్వ విద్యార్థి నాయకుల సమావేశానికి వెళ్లిన నర్సంపేట మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు.ఈ సంధర్భంగా భగత్ సింగ్ 94 వర్ధంతిని పురస్కరించుకొని మాజీ ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థి నాయకులు నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డు కూడలిలో అమరవీరుల స్థూపం వద్ద భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. తదనంతరం వారు మాట్లాడుతూ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటం చేసి దేశ స్వాతంత్రం కోసం భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ ఉరి కంభం ఎక్కారని వారిని స్ఫూర్తిగా తీసుకొని భారతదేశంలో 1970 వ సంవత్సరంలో అధ్యయనం – పోరాటం, స్వాతంత్రం ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో ఎస్ఎఫ్ఐ ఆవిర్భవించి అనేక విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నిర్వహించడమే కాకుండా సమాజం పట్ల బాధ్యతగా ఉన్న నాయకులను పౌరులను ఎస్ఎఫ్ఐ తయారు చేసిందని అన్నారు. నేటి యువతరం మరియు విద్యార్థులు భగత్ సింగ్ ను స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు కోరబోయిన కుమారస్వామి, శ్రీనివాస్ రెడ్డి, అక్క పెల్లి సుధాకర్, ఇస్లావత్ నెహ్రూ, వంగ రమేష్, తాళ్ల సునీల్, పడిదం రాజేందర్ ,బానోత్ లక్ష్మణ్ నాయక్ ,బానోత్ వీరన్న పాలడుగుల కుమారస్వామి, రమేష్ ,కందికట్ల వీరేష్, నరేష్ ,మధుకర్ ,సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జమిలీ ఎన్నికలు దేశ ప్రగతికి సోపానాలు





### జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్

తరిగొప్పుల మార్చ్ 23 మేజర్ న్యూస్ సూర్య తరిగొప్పుల మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఒకే దేశం ఒకే ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు ఈకార్యక్రమానికి జిల్లా బిజెపి అధ్యక్షులు సౌడ రమేష్ హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి జరగాలంటే జెమిని ఎన్నికలే శరణ్యం అన్నారు జెమిని ఎన్నికల వల్ల ప్రభుత్వానికి మరియు పార్టీల కు ఆర్థిక భారం తగ్గుతుందన్నారు అనునిత్యం ఎన్నికలు జరగడం వల్ల అవినీతి పెరిగిపోతుంది , వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం ఎన్నికల వ్యవస్థను వాడుకునే ప్రమాదం ఉందని వీటన్నిటికీ చరమగీతం పాడి ప్రజాస్వామ్య పరిరక్షణకై ఒకే దేశం – ఒకే ఎన్నిక తీసుకురావడం జరుగుతుంది అన్నారు , అదేవిధంగా యాసంగి లో నీరు అందక ఎండిపోయిన పంటలకు వరి, మొక్కజొన్నకు తక్షణమే ఎకరాకు 50 వేల చొప్పున రైతుల అందరికీ నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఒకే దేశం ఒకే ఎన్నిక కార్యక్రమం జిల్లా కన్వీనర్ పజ్జూరి లక్ష్మీనరసయ్య గారు అదేవిధంగా ఐలోని అంజిరెడ్డి గారు మండల కన్వీనర్ ఎడెల్లి రామ్ నర్సింహారెడ్డి ,కో కన్వీనర్ పబ్బోజు రామ్ బ్రహ్మచారి తలకొక్కుల శ్రీనివాస్ కొన్నేరాజు పెదబోయిన రాజు యాదవ్ ,జిలా సతీష్ చిలువేరు వెంకటేష్ గౌడ్, అరవింద్ కనకరాజు సుధాకర్ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు .

# నడి కూడ లో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం జన్మదిన వేడుకలు



నడి కూడ మార్చి 23 మేజర్ న్యూస్ సూర్య:నడి కూడ మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి యందు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నడి కూడ మండల ఎస్సీ విభాగం అధ్యక్షులు శనిగరపు సాంబయ్య ఆధ్వర్యంలో జన్మదిన కేక్ కట్ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా శనిగరపు సాంబయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ సంక్షేమానికి 20,232 బడ్జెట్ కోట్ల రూపాయలను మంజూరు చేసిందని, దీనిని దళిత సామాజిక వర్గానికి చెందిన అందరూ వినియోగించు కోవాలని, దళితుల సంక్షేమం కోరే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని,,రాజీవ్ యువ వికాసం ద్వారా కూడా ఉపాధి కల్పనకు కృషి చేస్తున్నదని,తద్వారా ఈ ఘనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సారాధ్యంలో ఎస్సీ సంక్షేమానికి పెద్ద ఎత్తున చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. అలాగే అసెంబ్లీ సమావేశాల్లో దేశంలో ఏ రాష్ట్రంలో చేయనీ ఏబిసిడి వర్గీకరణ కోసం చట్టబద్ధత కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీ. ఎస్సీల పట్ల చొరవ చూపినందుకు గాను హర్షం వ్యక్తం పరుస్తూ దీనికి కృషి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం తోడవడం ఆనందదాయకమని, ప్రజా పాలనలో అభివృద్ధి ప్రదాత పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అత్యంత కీలకంగా నియోజకవర్గంలోనీ ఎస్సిల సంక్షేమానికి పాటుపడే రీతిలో పనిచేస్తున్నారని, అలాగే వచ్చే కార్పొరేషన్ రుణాలు కూడా ఎస్సీ సామాజిక వర్గాల అందరికీ సమన్యాయం చేస్తారు కాబట్టి దీనిని ప్రతి ఒక్కరు నిరుద్యోగులు బాగుపడాలని రీతిలో రాజీవ్ యువ వికాసం ద్వారా కార్పొరేషన్ రుణాలు అందించే రీతిలో అనుక్షణం ప్రజాహితమే ప్రజా ప్రభుత్వ అందించడమే లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నడి కూడ మండల కమిటీ ప్రధాన కార్యదర్శి దుప్పటి సదానందం గౌరవాధ్యక్షులు కొడపాక రాజయ్య ఉపాధ్యక్షులు బొట్ల ప్రేమ్ సాగర్ కమిటీ సభ్యులు, శనిగరపు రాజు దుప్పటి రాజయ్య విజేందర్ ప్రభాకరు మాలేష్ సుమన్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సాయి పేటలో మందకృష్ణ మాదిగకు పాలాభిషేకం



ధర్మసాగర్ మార్చి 23 (మేజర్ న్యూస్)హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం సాయి పేట గ్రామంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఫ్లెక్సీకి ఆ సంఘం నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఆదివారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అన్వేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి గంగారం శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ లు ని మాట్లాడారు. ఎస్సీ ఉపకులాల్లోని అట్టడుగు వర్గాలకు రిజర్వేషన్లు అందడం లేదన్న ఉద్దేశంతో 30 సంవత్సరాలుగా మొక్కవోని ధైర్యంతో ఏబిసిడి వర్గీకరణ ఉద్యమ నడిపించిన మందకృష్ణ మాదిగ ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేయడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. దేశంలో ని అత్యున్నత న్యాయస్థానం తీర్పు మేరకు రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఎమ్మార్పీఎస్ ఏబిసిడి వర్గీకరణ బిల్లును ఆమోదించిన పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పుట్ట ప్రశాంత్ మండల నాయకులు, పవన్ , చేరాలు ,పోచయ్య, ప్రసాద్, సూరిబాబు, సుఖేందర్, జనార్ధన్, రమేష్ పాల్గొన్నారు.

## భగత్ సింగ్ కు నివాళులు అర్పించిన ఏఐఎస్ఎఫ్



హసన్పర్తి, మార్చి23, మేజర్ న్యూస్ (సూర్య).ఏఐఎస్ఎఫ్ కేయూ యూనిట్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా ఆదివారం కేయూ ఫస్ట్ గేట్ ముందు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ కాకతీయ యూనివర్సిటీ కన్వీనర్ కొమ్ము సాయి మాట్లాడుతూ.. భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవ్ ఆశయాలను కొనసాగిస్తామన్నారు. భగత్ సింగ్ కి భారతరత్న ప్రకటించాలని డిమాండ్ చేశారు. భగత్ సింగ్ జయంతి వర్ధంతిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు సిపతి వినయ్, ఏఐఎస్ఎఫ్ కో కన్వీనర్ బొల్లి అవినాష్, వావిలాల నితీన్,ఏఐఎస్ఎఫ్ కమిటీ సభ్యులు వినోద్, అన్వేష్, రాజేష్ ,రవితేజ పాటు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ విజయచందర్ రెడ్డిని కలిసిన రాయపర్తి బిజెపి నాయకులు..



నడి కూడ మార్చి 23 మేజర్ న్యూస్ సూర్య: బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ విజయచందర్ రెడ్డి ఆరోగ్య సమస్యల తో హైదరాబాద్ హాస్పిటల్ కి వెళ్లి తన స్వగృహం కు రావడం జరిగింది. ఆదివారం నడికుడ మండలం రాయపర్తి బిజెపి నాయకులు వారి స్వగృహం హనుమకొండ నందు డాక్టర్ విజయ చందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని ఆ దేవుడిని వేడుకుంటున్నామని అన్నారు వారిని కలిసిన వారు రాయపర్తి గ్రామ బిజెపి కార్యకర్తలు, బీజేపీ సీనియర్ నాయకులు పర్నెం మల్లారెడ్డి , మోత్కూరి శంకరయ్య , రాయపర్తి గ్రామ అధ్యక్షులు మూల తిరుపతి రెడ్డి , ఓబీసీ మోర్చా హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు బాణాల శ్రీనివాస్ లు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

# భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడుతాం



ఎంసిపిఐ(యు) నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవుల 94 వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

వరంగల్ , మార్చి23 మేజర్ న్యూస్(సూర్య)భారత స్వతంత్ర సంగ్రామంలో తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలిన విప్లవ వీరులు భగత్ సింగ్,రాజ్ గురు,సుక్ దేవుల త్యాగాల స్ఫూర్తితో పెట్టుబడుదారి అనుకూల దోపిడీ విధానాలను వ్యతిరేకిస్తూ సమ సమాజం కోసం పోరాడుతామని ఎంసిపిఐ(యు) నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ అన్నారు.అదివారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) వరంగల్ నగర కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.ఈ సందర్భంగా చుంచు జగదీశ్వర్ మాట్లాడుతూ అమరుల త్యాగాలతో స్వాతంత్రం సిద్ధించి ప్రజలు ఊపిరి పీల్చుకున్నారని బ్రిటిష్ పాలకులను తరిమికొట్టారని,కానీ నేటి మోడీ ప్రభుత్వం సామ్రాజ్యవాదులకు వత్తాసు పలుకులు ప్రజాస్వామ్యాన్ని పణంగా పెట్టిందని అన్నారు.వివిధ తరగతుల ప్రజానీకం తమ హక్కుల కోసం పోరాడితే ఉక్కు పాదం మోపుతూ నియంతృత్వం ప్రవేశపెడుతున్నారని ప్రజా సమస్యలు గాలికి వదిలేసారని,ఇలాంటి పరిస్థితుల్లో అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను నెలకొల్పాలని పిలుపునిచ్చారు.అందుకు అనుగుణంగా కార్యకర్తలు పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ నగర నాయకులు ఐతమ్ నాగేష్ అప్పనపురి నర్సయ్య మాలి ప్రభాకర్ పరిమళ గోవర్ధన్ రాజు నలివెల రవి రాయినేని ఐలయ్య జటబోయిన నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# అజాంజాహి మిల్లు కార్మికులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం






మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

కార్మికుల కు సిఎం ఇచ్చిన హామీ ఏమైనట్టు

సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కార్మికులకు ఇంటి స్థలం కేటాయించాలి

హనుమకొండ ,మార్చి 23 ,మేజర్ న్యూస్ సూర్య,ఎన్నికల ముందు సాక్షాత్తు ఎనుముల రేవంత్ రెడ్డి అజంజాహి మిల్లు కార్మికులు ఎక్కడ స్థలం కోరితే అక్కడ ఇస్తామని హామీ ఇచ్చారని,ఇప్పుడు ఆ హామీ ఏమైనట్టు అని వరంగల్ తూర్పు మాజి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. ఆదివారం బిఆర్ఎస్ కార్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులను నమ్మించి ఎన్నికల్లో ఓట్లు వేయించుకుని మోసం చేశారన్నారు.కనీసం కార్మిక భవన్ కబ్జాకు గురైన ఇంత వరకు దానిపైన మాట్లాడకపోవడం విడ్డూరం.కార్మిక భవనం సర్వే నెంబర్ మార్చి గొట్టిముక్కల నరేష్ రెడ్డి అనే వ్యక్తికి అప్పగించారు.2015లో కొండా సురేఖ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎమ్మార్వో ద్వారా సర్వే నెంబర్ మార్చారని కార్మిక భవన్ కు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు ఉన్నాయి అని తెలిపారు.వ్యవసాయ భూములను మాత్రమే మ్యుటేషన్ చేసే హక్కు ఉంటుందని మున్సిపాలిటీ పరిధిలో ఇంటి నెంబర్ ఉన్న భవనాన్ని మ్యుటేషన్ చేసిన ఎమ్మార్వోపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వెంటనే ఇతరులకు ఇచ్చిన కార్మిక భవన్ భూమి హక్కుల అనుమతులను రద్దు చేసి,నిజ నిర్ధారణ కమిటీ వేయాలి డిమాండ్ చేశారు.మేడే వరకు కార్మికులకు న్యాయం చేయకుంటే కార్మికులంతా నిరసన తెలుపుతారు. వ్యక్తిగతంగా భవనాన్ని నిర్మించుకుంటారు.దొంగేదొంగ అన్నట్టు అర్ధరాత్రి కార్మిక భవనాన్ని కూల్చేసి కొండా మురళి ప్రైవేట్ వ్యక్తులతో కలిసి కొబ్బరికాయ కొట్టింది నిజం కాదా.. ?.. కొండా సురేఖ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కార్మిక భవన్ భూమిని మ్యుటేషన్ చేసింది నిజం కాదా.. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కాంగ్రెస్ హయాంలోనే అజాంజాహి మిల్లు మూతపడింది నిజం కాదా..అని గుర్తుచేశారు.ఇప్పటి కైన కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అజాంజాహి మిల్లు కార్మికులకు పట్టాలు ఇవ్వాలని అన్నారు.సిఎం చోరవ తీసుకుని కబ్జాదారుల కు సహకరించిన వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అజంజాహి మిల్లు కార్మికులు,వారి కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

# లొంక ఐలయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు..

## ఐలయ్య చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



పాలకుర్తి మార్చ్ 23 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామానికి చెందిన, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లొంక ఐలయ్య ఇటీవల మరణించాడు. విషయం తెలుసుకున్న, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిర్రు సోమేశ్వర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, 9,500 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఐలయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటాన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని విధాల కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సింగిరెడ్డి సత్తిరెడ్డి, చిట్యాల ఐలమ్మ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోనే అశోక్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు గోనె మహేందర్ రెడ్డి, యూత్ గ్రామ అధ్యక్షుడు ముస్కురాము, ముసుకు బాబురావు, బిర్రు వెంకటేశ్వర్లు, తోడుసు అశోక్, అనుముల రమేష్, మహమ్మద్ చాంద్ బాషా, గోనె మల్లేష్, దామర సోమయ్య, అనుముల రాజు, పులి శ్యామ్, దామెర ప్రశాంత్, లొంక సురేష్, గాదరి కుమార్, తోడుసు మల్లేష్ తదితరులున్నారు.

## భగత్ సింగ్ త్యాగశీలత యువతకు మార్గదర్శకం.

### -సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి



కురవి మార్చి 23,మేజర్ న్యూస్ (సూర్య):దేశం కోసం నాడు భగత్ సింగ్ చేసిన పోరాటం త్యాగ శీలత యువతకు మార్గదర్శకం కావాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం కురవి మండల కేంద్రంలోని సి పి ఐ పార్టీ కార్యాలయ%శీ% లో భగత్ సింగ్ 94వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే దేశ స్వతంత్రం కోసం రాజ్ గురు సుకుదేవ్ లతో విప్లవ పంథా లో పోరాటాన్ని నడిపి, పార్లమెంటుపై పొగ బాంబు విసిరి దేశ ప్రజల స్వతంత్ర ఆకాంక్షను వెలిబుచ్చారని అన్నారు. ఆంగ్లేయుల కుట్రలో భాగంగా 23 సంవత్సరాల వయసులోనే చిరునవ్వుతో ఉరి తాడును ముద్దాడి , యువతలో దేశభక్తిని రేకెత్తించిన మహోన్నత త్యాగశీలి భగత్ సింగ్ అని అన్నారు. నాటి నుండి నేటి వరకు యువతకు ఆదర్శప్రాయుడుగా స్ఫూర్తి ప్రదాతగా భగత్ సింగ్ నిలిచాడని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య, తురక రమేష్, కన్నె వెంకన్న బుడం వెంకన్న దూది కట్ల సారయ్య బొల్లం ఉప్పలయ్య కలగూర నాగరాజు, నిలుగొండ నాగేశ్వరరావు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రేణిగుంట్ల సమ్మయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే రేవూరి..





పరకాల రూరల్ మార్చి 23 మేజర్ న్యూస్ సూర్య:పరకాల మండలం కామారెడ్డి పల్లి గ్రామంలో రేణిగుంట్ల సమ్మయ్య ఇల్లు ఇటీవలే విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధం కావడం జరిగింది. ఆదివారం సమాచారం తెలుసుకున్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ దగ్ధమైన ఇల్లును పరిశీలించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, రేణిగుంట్ల సమ్మయ్యకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదే కాకుండా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్, ప్రభుత్వ తరపున తగు నష్టపరిహారాన్ని అందజేస్తామని వారి కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి. కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అసలైన తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి కమిటీలు వేయాలి

### -తెలంగాణ ఉద్యమ ఐక్య జేఏసీ మండల కన్వీనర్ పన్నీరు యాకన్న

పాలకుర్తి మార్చ్ 23 మేజర్ న్యూస్ (సూర్య)ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకై పోరాడిన తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి కమిటీలు వేయాలని తెలంగాణ ఉద్యమ ఐక్య జేఏసీ మండల కన్వీనర్ పన్నీరు యాకన్న ఆదివారం విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ" పాలకుర్తి మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమం కోసం పోరాడిన అసలైన ఉద్యమ నాయకులను గుర్తించి కమిటీలను ఏర్పాటు చేయాలని కోరారు. కొందరు తెలంగాణ ఉద్యమకారుల పోరం అని చెప్పి కమిటీలు వేస్తున్నారని తెలంగాణ ఉద్యమ పోరం అనేది ఒక రాజకీయ పార్టీకి సంబంధం కాదని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల జనగామ జిల్లా ఐక్యవేదిక అనేది ఏ పార్టీకి సంబంధం లేకుండా ఏర్పాటు చేయాలని అన్నారు. ఆనాడు తెలంగాణ కోసం దెబ్బలు తిని కేసుల పాలైన ఉద్యమకారులకు గుర్తింపు లేకుండా చేశారు. ఈనాడు మళ్ళీ ఉద్యమ కారులను పక్కాన పెట్టి కొన్ని రాజకీయ పార్టీ నాయకులు మాత్రమే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అని కమిటీలను ఏర్పాటు చేసుకుంటున్నారని ఇప్పటికైనా అసలైన ఉద్యమకారులను గుర్తించి తెలంగాణ ఉద్యమకారుల ఐక్య జేఏసీ ఆధ్వర్యంలో అందరినీ కలుపుకొని కమిటీలను వేయాలని ఆయన కోరారు.



# గో ఆధారిత వ్యవసాయమే మేలు



### -వ్యవసాయ శాస్త్రవేత్త జలపతిరావు

దామెర:సూర్య(మేజర్ న్యూస్)రసాయన ఎరువులు పురుగు మందులకు బదులుగా గోఆదారిత,శాస్త్రీయ వ్యవసాయమే మేలని వ్యవసాయ శాస్త్రవేత్త జలపతిరావు అన్నారు. దామెర మండలంలోని ఎన్ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన గో ఆదారిత వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమంలో జె బి డి సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... ఎరువులను,పురుగు మందులను వాడటంద్వారా మానవుల ఆరోగ్యం క్షీణిస్తుందని అన్నారు. రసాయన ఎరువులు మానవ మనుగడకు ప్రమాద భరితంగా మారాయని పంటలలో రసాయన ఎరువులు ఎక్కువగా వాడడం వలన పంట ఎక్కువ ఉత్పత్తి వస్తుందనె ఆలోచన వల్ల భూసారాన్ని పీల్చి పిప్పి చేస్తుందని భూసారాన్ని తగ్గించి రాబోయే కాలాలలో పంటలే పండకుండా పోతాయని అన్నారు.మన పూర్వీకులు గో ఆధారిత వ్యవసాయంతో పాటు కాలానుగుల మార్పుల వల్ల వచ్చే రోగాలను గుర్తించి భూసారం తగ్గకుండా పంటలు వేసే వారన్నారు.ఆవు మూత్రం పేడతో జీవామృతం, కాషాయంలా తయారు చేసుకుని వ్యవసాయంలో తక్కువ పెట్టుబడి పెట్టి ఎక్కువ ఆదాయం పొందవచ్చునని అన్నారు.ఈ కార్యక్రమంలో సిరికొండ తిరుపతిరావు, సాంబారి సమ్మారావు, నాయినేని సంపత్ రావు,పున్నం రాజిరెడ్డి వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పాలిట శాపంగా మారిన వేబిడ్జిలు

దామెర: సూర్య(మేజర్ న్యూస్)దామెర మండలంలోని గూడెప్పాడు, ఊరుగొండ గ్రామాల మధ్యగల వే బ్రిడ్జిలలో నిత్యంకాంటాలు జరుగుతుంటాయి.ఈ క్రమంలో ఇటీవల మొక్కజొన్న సీజన్ కావడంతో రైతులు మొక్కజొన్న కంకులను కాంటాలకు తీసుకువస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం ఆత్మకూరు మండలం కామార%శీ% గ్రామానికి చెందిన రైతు తోటరాజేందర్ తను పండించిన హైటెక్ సీడ్ మొక్కజొన్న కంకిని అమ్మే క్రమంలో గూడెపాడు సమీపంలో గల మణికంఠ వేబ్రిడ్జి పై తూకంవేయగా 649 5 క్వింటాళ్లు బరువు రాగా సమీపంలోని హనుమాన్ వే బ్రిడ్జి పై తూకం వేయగా 6330 క్వింటాసుల బరువు వచ్చినది రెండు వే బ్రిడ్జిల మధ్య ఒక క్వింటా 45 కిలోల తేడా రావడంతో అది గమనించిన రైతులు ఆందోళనతో ఆదివారం సాయంత్రం 163 జాతీయ రహదారిపై రాస్తారోకో చేయడంతో రెండు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి.అదే దారిలో పరకాల నుండి హనుమకొండకు వెళ్తున్నక్రమంలో భారీగా వాహనాలు నిలిచి ఉండడంతో హుటాహుటిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి రైతులవద్దకు వచ్చి



సమస్యను అడిగి తెలుసుకుని వే బ్రిడ్జి వద్దకు వెళ్లి అధికారులకు ఫోన్లు చేసి సీడ్ కంపెనీ వారిని మరియు వే బ్రిడ్జి వారిని పిలిపించి రైతుల సమస్యను సర్దుబాటు చేయాలని కోరారు. తప్పు జరిగినట్లయితే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆయన కోరారు.

# శ్రీ సోమేశ్వర ఆలయానికి వెండి గంగాళం, అష్టలక్ష్మి చెంబు సమర్పించిన భక్తుడు



పాలకుర్తి మార్చ్ 23 మేజర్ న్యూస్ (సూర్య)శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి ఆలయానికి వెండి గంగాళం, అష్టలక్ష్మి చెంబును భక్తుడు సమర్పించినట్లు ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. స్వామివారి పూజా కార్యక్రమాల్లో అభిషేకం నిర్వహించడానికి హనుమకొండ కు చెందిన భక్తుడు నాంపల్లి మదనాచారి, లత, కుటుంబ సభ్యులు ప్రణీత్, నిహారిక, ప్రభాత్,రుషిత దంపతులు రూ. 2,92,000 విలువైన 2 కేజీల 981 గ్రాముల మిశ్రమ వెండి తో తయారు చేసిన వెండి గంగాళం, అష్టలక్ష్మి వెండి చెంబును ఆలయానికి అందజేసినట్లు ఈవో తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన ముఖ్య అర్చకులు దేవగిరి రమేష్, ఆలయ సూపర్ డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, మేరుగు మధు, కమ్మగాని సతీష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలి**

**కొవ్వు శాతాన్ని తగ్గించుకునేందుకు మాంసాహారం, మద్యానికి దూరంగా ఉండాలి**

**మాజీ సైనిక వైద్యాధికారి కల్నన్ డాక్టర్ బిక్షపతి**

**ఓం సార్ ఆసుపత్రిలో 250 మందికి ఉచిత వైద్య పరీక్షలు**



పాలకుర్తి మార్చ్ 23 మేజర్ న్యూస్ (సూర్య)ప్రస్తుత పరిస్థితుల్లో ఆరోగ్యం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ సైనిక వైద్యాధికారి కల్నన్ డాక్టర్ మాచర్ల బిక్షపతి సూచించారు. ఆదివారం మండల కేంద్రంలో గల ఓం సార్ ఆసుపత్రిలో ఆసుపత్రి వైద్యాధికారిణి డాక్టర్ కె అపర్ణ ఆధ్వర్యంలో 250 మందికి 10 నుండి 12 వేల విలువచేసే ఫైబ్రో స్కాన్, బిఎండి, థైరాడ్ వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్నన్ డాక్టర్ బిక్షపతి మాట్లాడుతూ 250 మందిలో 100 మందికి కాలేయం సంబంధించి ఫైబ్రో స్కాన్, వందమందికి బిఎండి, 50 మందికి థైరాడ్ వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. కాలేయం సంబంధించిన వైద్య పరీక్షల్లో పదిమంది మాత్రమే ఎలాంటి కొవ్వు శాతం లేకుండా ఉన్నారని, మిగతా 90 మంది లివర్ లో కొవ్వు శాతం ఎక్కువగా ఉందని తెలిపారు. బిఎండి వైద్య పరీక్షల్లో 100 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని 70 మందికి కాల్షియం లోపం తక్కువగా ఉందని తెలిపారు. కొవ్వు శాతాన్ని తగ్గించేందుకు ఊబకాయం (బరువును) తగ్గించాలని, షుగర్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మాంసాహారం, మద్యానికి దూరంగా ఉండాలని, సమతుల్య ఆహారం ఆకుకూరలు పాలు పండ్లు చేపలు వాడాలని సూచించారు. కాల్షియం లోపం ఉన్న వ్యాధిగ్రస్తులు ఉదయం సూర్య రష్మీ సమయంలో గంటసేపు (వాకింగ్) నడవాలని సూచించారు. కాల్షియం లోపం ఉన్నవారు మాంసాహారం, మద్యాన్ని తీసుకోరాదని ఆకుకూరలు పాలు పెరుగు నెయ్యి లాంటి ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ఓం సార్ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిరంతరం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, గ్రామీణ ప్రాంత ప్రజలు కార్పొరేట్ స్థాయిలో నిర్వహించే ఉచిత వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాలను కొవ్వు శాతం రహిత పదార్థాల నుండి కాపాడుకోవాలని సూచించారు. అనంతరం ఆసుపత్రి వైద్యాధికారిణి కె అపర్ణ, ట్రాన్స్కో ఏఈ ఆవిరినేని రణధీర్ రావులను ఘనంగా సన్మానించారు. ఓం సార్ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య పరీక్షలకు భారీగా స్పందన లభించింది. గ్రామీణ ప్రాంతాల నుండి ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్, ఎస్సై మేకల లింగారెడ్డి, మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య, పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, నాయకులు కమ్మగాని నాగన్న, ల్యాబ్ టెక్నీషియన్ లు తరుణ్, సాయి, సూర్య లతోపాటు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఒగ్లాపూర్ సమీపంలో గంజాయి ప్యాకెట్ల పట్టివేత



దామెర:సూర్య(మేజర్ న్యూస్) ఆదివారం ఉదయం ఒగ్లాపూర్ సమీపంలో ఉదయం తొమ్మిది గంటల సమయంలో దామెర ఎస్ ఐ కొంక అశోక్ తన సిబ్బందితో దామెర పరిధిలో పెట్రోలింగ్ చేయుచున్న సందర్భంలో ఓగ్లాపూర్ గ్రామ బస్టాప్ దగ్గర ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని పట్టుకొని తనఖీ చేయగా వారు బిషాల్, బీరో ఒడిస్సా కు చెందినట్లు గుర్తించారు. వీరిద్దరిలో ఒకరు పదిహేను సంవత్సరాల మైనర్ బాలుడు కూడా ఉన్నాడు.ఇద్దరు నిషేధిత ఎండు గంజాయి ప్యాకెట్లతో ఉండగా వారిని పట్టుకుని వారి నుండి పందొమ్మిది కిలోల ఐదు వందల పది గ్రాముల రెండు గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయగా పరకాల రూరల్ సీ.ఐ. రంజిత్ రావు దర్యాప్తు ప్రారంభించి వారిని రిమాండ్ కు పంపించినారు.

## యువత బెట్టింగ్ యాప్‌ల జోలికి పోవద్దు

## ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు



భీమదేవరపల్లి, మార్చి 23(మేజర్ న్యూస్ సూర్య):ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ లు కుటుంబాలను బలి తీసుకుంటున్నాయని, యువత బెట్టింగ్ యాప్ ల జోలికి పోవద్దని ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు హెచ్చరించారు. ఐపీఎల్ 18 వ సీజన్ ప్రారంభం కావడంతో యువత డబ్బు సంపాదన కోసం బెట్టింగ్ యాప్ లపై కన్నేస్తున్నారన్నారు. ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ ల బారిన పడి ఉన్నదంతా పోగొట్టుకుని, అప్పుల ఊబిలో కూరుకుపోవడంతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలు ఏం చేస్తున్నారనే విషయాన్ని ఎప్పటికప్పుడు గమనించాల్సిన బాధ్యత ఉందన్నారు. బెట్టింగ్ యాప్‌ల బారిన పడి యువత మోసపోవద్దని ఎస్ఐ సాయిబాబు సూచించారు.

## రైతు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

## అధ్యక్షుడిగా ఎన్నికైన సన్నిల రవి



భీమదేవరపల్లి, మార్చి 23(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రైతు సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి రాములు ఆధ్వర్యంలో మండల రైతు సంఘం ఎన్నికలు జరిగాయి. రైతు సంఘం నూతన అధ్యక్షుడిగా సన్నిల రవి, ప్రధాన కార్యదర్శిగా బోడ బాలరాజు, ఉపాధ్యక్షుడిగా తాళ్లపల్లి కుమారస్వామితో పాటు 15 మంది సభ్యులతో కూడిన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఊట్కూరి రాములు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేయాలని, తీవ్ర కరువులో కొట్టుమిట్టాడుతున్న రైతాంగాన్ని ఆదుకునేందుకు రైతు భరోసా వెంటనే విడుదల చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు రుణమాఫీ రూ.2 లక్షల వరకు ఉన్న రైతులకు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుంచు కుమారస్వామి, చిట్యాల లక్ష్మారెడ్డి, తిరుపతిరెడ్డి, కుమారస్వామి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.